ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 643

ఉదయం 122446

Telephone: 4343

చందా రేట్లు

	పోస్టు ద్వారా కు. న.పై.	పోస్టు ద్వారా కు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజరు
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

బస్సులు అమ్ముకము
సిటీ రూటునకు పనికివచ్చు ఫార్ వార్డ్ టైపు 1956 ఫార్గో, 1960 డాడి, 1962 బెడ్‌ఫోర్డు వాయిదాల పద్ధతిని అమ్ముటకు సిద్ధముగా వున్నవి.
వివరములకు ఈ క్రింది వారితో సంప్రదించగలరు:
రవీంద్రా లాడ్జి
కాంగ్రెసు ఆఫీసురోడ్డు, విజయవాడ-2.
ఫోన్: 5025. 5911.

సంపుటి 8 :: సంచిక 113 | విజయవాడ, అక్టోబర్ 24, 1967 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా దశసూత్ర ఆర్థిక కార్యక్రమం

ఎనిమిది మంది కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సీనియర్ సభ్యుల వివరణ

దేశాభివృద్ధికి దోహదంచేయని చర్యలను వాయిదావేయాలని సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 —

అఖిలభారత కాంగ్రెసు సంఘం ఆమోదించిన దశసూత్ర ఆర్థిక కార్యక్రమం కాల పరిమితి విధానం, అమలులను రాజకీయ, ఆర్థిక వాస్తవికతలకు అనుగుణంగా సర్దుబాటు చేయవలసి వున్నదని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఉపనాయకుడు శ్రీ ఎన్. ఎన్ మిశ్రా, కార్యదర్శి శ్రీ పి వెంకటసుబ్బయ్యగారలతో సహా ఎనిమిది మంది సీనియర్ సభ్యులు నేడు తెలియజేశారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులకు అందజేసిన ఒక నోటులో ఈ పార్లమెంటు సభ్యులు ఏదైనా ఒక కార్యక్రమాన్ని అర్థిక పరిస్థితి క్షీణించడం గాని, దేశంలో రాజకీయ అస్థిరత్వం పెచ్చుపెరుగడం గాని జరిగే ఎడల, అది ఎటువంటి సామ్యవాద కార్యక్రమానికి దారితీయవచ్చునని వాయిదావేయక తప్పదని తెలియజేశారు.

బ్యాంకుల జాతీయకరణ. మాజీ సంస్థానాధీశుల భరణాల రద్దు విషయాన్ని ప్రస్తావించి, ఈ అర్థిక కార్యక్రమం ప్రణాళికా కాలం 1975-76 నాటికి ప్రజలకు ప్రాథమిక జీవితావసరాలను కల్పించడమే సరి. ఈ దృష్టితోనే ఎలాంటి కార్యక్రమాన్నైనా కొనసాగించాలని వారు అన్నారు.

ఈ విషయాన్ని వెనుకకు నెట్టి, దానిని పూర్తిగా మరిచిపోవడం విధాయకరమని వారు అన్నారు.

బ్యాంకుల జాతీయకరణ సమస్యపై నోటులో ఈ విధంగా చెప్పారు.

"బ్యాంకులపై సాంఘిక యాజమాన్యం తన్నవివరి అనే విషయంలో మనకు సదుద్దేశాలు ఏవి ఉన్నప్పటికీ ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రణాళికలను అమలుజరపలేము."

మనం యాజమాన్య యంత్రాంగం విధానం ద్వారా ముందుకు పోలేమని, ఉద్దేశించిన లక్ష్యాలకు అది అనుగుణంగా వున్నదీ లేనిదీ చూడాలని కూడా వారు తెలియజేశారు.

ఎన్నికల ప్రణాళికలోను, దశసూత్ర కార్యక్రమం తీర్మానంలోను నిర్దేశించిన ఆవశ్యకతలపై సాంఘిక యాజమాన్యం విషయంలో ఒక పెద్దవి, జాతీయకరణతో సాంఘిక లక్ష్యాలు వాటంతట అవే సిద్ధిస్తాయనలేమని విడు నోటులో వివరించారు.

బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తిచేయవలసిన కొన్ని సాంఘిక, ఆర్థిక లక్ష్యాలను మనం నెరవేర్చాలని వారు పేర్కొన్నారు.

లోకంతీరు

"గాంధీ కాదు, నీతకాదు! మొన్న మన పూరివాడొకడు బెజవాడ వెళ్లి సినిమాతారల్ని చూపివచ్చాడు. వాణ్ణి చూడాలికి జనం పేలంవెర్రిగా ఎగబడ్డారు."

"శతాబ్దాలుగా పరిఢవిల్లుతున్న సింహళ - భారత సంబంధాలు"

పునరుద్ఘాటించవలసిన అవసరంలేదని గవర్నర్‌జనరల్ గోపల్లవ వివరణ

పాలం విమానాశ్రయంలో రాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్ ప్రధాని శ్రీమతి గాంధి ప్రభృతుల ఘనస్వాగతం

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 —

సింహళ గవర్నర్ జనరల్ శ్రీ విలియం గోపల్లవ నేటి ఉదయం బొంబాయి నుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చినప్పుడు విమానాశ్రయంలో ఘనమైన స్వాగతం ఇవ్వబడింది.

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ తన స్వాగతోపన్యాసంలో శ్రీ గోపల్లవ ఇండియా సందర్శన ఉభయదేశాల మధ్య ఇప్పుడున్న సదవగాహనను పెంపొందింపగలదని అన్నారు.

స్వాతంత్ర్యానికి కృతజ్ఞత తెలియజేస్తూ ఇండియా - సింహళాల మధ్య శతాబ్దాలుగా పెనవేసుకొనిపోయిన అర్థిక, సాంస్కృతిక మతపరమైన సంబంధాలను గురించి పునరుద్ఘాటించవలసినవని లేదని శ్రీ గోపల్లవ అన్నారు.

ఉభయ దేశాల మధ్య గల బౌగోళిక సామీప్యత తమదేశ ప్రజలు భారతీయ జీవిత విధానం, చింతనధారతో సత్సంబంధాలు ఏర్పాటుచేసుకొనడానికి అవకాశం కల్పించిందని ఆయన అన్నారు. ఈసంబంధాలవల్ల తమ సంస్కృతి సంప్రదాయాలు సుసంపన్నమైనాయని సింహళం గవర్నర్ జనరల్ అన్నారు.

శ్రీ గోపల్లవ బి.ఎ.ఎస్ జెట్ లైనర్ టి.యు.124 పుష్పక్ విమానం నుంచి బయటకు రాగానే ఆయన గౌరవార్థం 21 సార్లు వీరంగులు మ్రోగించబడ్డాయి.

సింహళం గవర్నర్‌కు స్వాగతం చెప్పడానికి రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌తో పాటు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆమె మంత్రివర్గ సహచరులు, దౌత్యప్రతినిధులు, సీనియర్ అధికారులు విమానాశ్రయానికి వచ్చారు. సింహళం-భారతదేశాల పతాకాలతో విమానాశ్రయాన్ని అలంకరించారు.

ఢిల్లీ మేయర్ శ్రీ గోపల్లవను పుష్పమాలాంకృతుని చేశారు. శ్రీమతి గోపల్లవకు పుష్పగుచ్ఛాన్ని సమర్పించారు. ఈ సందర్భంలో త్రివిధ దళాలకు చెందిన సైనికులు సింహళ గవర్నర్‌కు వందనం సమర్పించారు.

అటు పిమ్మట రాష్ట్రపతి వెంటనాగా రాష్ట్రపతి భవనానికి కారులో వెళ్ళారు.



శ్రీ విలియం గోపల్లవ

ఎల్లోరా గుహల సందర్శన

బౌరంగాబాద్, అక్టోబర్ 23 — సింహళ గవర్నర్ జనరల్ ఎల్లోరా గుహలను సందర్శించే నిమిత్తం నిన్న ఉదయం ఇక్కడికి విమానంలో వచ్చారు.

విమానాశ్రయం నుంచి నరాసరి ఆయన కారులో ఎల్లోరా వెళ్ళి 10, 16 నంబరు గుహలను సందర్శించారు. పదవ నంబరు గుహ బౌద్ధస్మారక చిహ్నాలకు ప్రసిద్ధి గాంచింది. 16 నంబరు గుహ 'కైలాస్' అని ప్రసిద్ధి గాంచింది.

ఒకే రాతిలో మలచిన బౌద్ధ శిల్ప నిర్మాణాన్ని ఆయన అత్యంత శ్రద్ధాసక్తులతో పరిశీలించారు. గుహలను గురించి వివరించుతున్న భారత పురాతత్వశాఖ లెక్చరర్ శ్రీ మధుసూదనరావుతో ఆయన అనేక ప్రశ్నలు వేశారు.

దేవాలయపు చెక్కడం, శిల్ప నిర్మాణపు హొయలు, ఎంత కాలం ఉన్నా కళా హీనం కాని రంగులను చూసి ఆయన ముగ్ధులయ్యారు. సింహళంలోని స్త్రీగీయచిత్రాలను ఇవి గుర్తుకు తెస్తున్నాయని ఆయన అన్నారు.

బొంబాయినుంచి సింహళ గవర్నర్ ఢిల్లీ పయనం

బొంబాయి, అక్టోబర్ 23 — నగరంలో రెండురోజులు గడపిన అనంతరం సింహళం గవర్నర్ జనరల్ శ్రీ విలియం గోపల్లవ నేడొక ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ వెళ్ళారు.

ఇండియా ప్రభుత్వం ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ గోపల్లవ ఇండియాలో 13 రోజులపాటు అధికార పర్యటన జరుపుతున్నారు.

విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్, శ్రీమతి జారా చెరియన్ రాష్ట్ర సివిల్ సప్లయిస్ స్టేట్ మంత్రి శ్రీ ఎస్. జి. వార్టక్ సింహళ గవర్నరుకు వీడ్కోలు చెప్పారు.

రైలు స్టేషన్‌పై అల్లరిమూక దాడి

పూనా సమీపంలో రైలుపెట్టెల ధ్వంసం: బాష్పవాయు ప్రయోగం

బొంబాయి, అక్టోబర్ 23 —

కొందరు అల్లరి మూకలు రాళ్ళు విసరడం కారణంగా పూనా సమీపంలోగల శివాజీనగర్ రైలు స్టేషన్ భవనం, పూనా-బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్ పెట్టెలు ధ్వంసం కావడమేగాక, ముగురు వ్యక్తులకు గాయాలు తగిలినట్టు కేంద్ర రైల్వే ప్రధాన కార్యాలయానికి చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఈ మూకను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువుకూడా ప్రయోగించవలసి వచ్చింది.

పూనా నుంచి తలేగామ్ వచ్చేవారిని తీసుకొని వెడుతున్న ఒక లోకలు ఇండివికాజీనగర్‌లో బిలిసేయడంతో ఈ కలోంం సంభవించినదని రైల్వే అధికారులు తెలియజేశారు. అంతకుముందువచ్చిన ఒకగూడ్సు బండికి, హోంసిగ్నల్‌లో ఏదో లోపం ఏర్పడడంతో ఎమ్ఎంలోని కిర్కీస్టేషన్‌కు వంపవలసివచ్చి కారణంగా ఈ జాప్యం జరిగిందట.

పూనా పోలీసు కమిషనర్ హుటాహుటిని పోలీసు బలంతో అక్కడకు వెళ్లి బాష్పవాయు ప్రయోగంతోనాక్షి ఎదిస్థితిని అదుపులోకి తెచ్చారు.

బొంబాయి వెళ్ళవలసిన జనతా ఎక్స్‌ప్రెస్ ఉదయం పది గంటలకు శివాజీనగర్ నుంచి బయలు దేరి వెళ్ళింది.

83 కోట్ల మేరకు రైతులకు దీర్ఘకాలిక ఋణాలు మంజూరు

— భూమితనఖా బ్యాంకుల నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 —

సహకార సంఘాల ద్వారా 1967-68 లో రైతులకు 83.50 కోట్ల రూపాయలు దీర్ఘ కాలిక ఋణంగా లభించ గలదు.

భూమి తనఖా బ్యాంకులచే రైతులకు దీర్ఘకాలిక ఋణాల మంజూరుకు సంబంధించిన నిర్ణయం మొన్న 19 న శేడీన ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమావేశంలో జరిగింది.

సహకార రంగంలో ఈ సంవత్సరం రైతులకు స్వల్పకాలిక ఋణంగా 500 కోట్లు లభిస్తుంది.

రైతులకు భూమి తనఖా బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక ఋణం లభించింది భూమి మరామత్తు, స్వంత నీటిపారుదల ఏర్పాట్లు వంపుల కొనుగోలు వంటి వాటికి ఋణ సదుపాయం కల్పిస్తాయి.

దీర్ఘకాలిక ఋణాలను రైతులు ఏడు నుంచి 15 సంవత్సరాలలో తిరిగి చెల్లించవలసి వుంటుంది.

ఈ సంవత్సరం కమర్షియల్ బ్యాంకులు కూడా పెద్దతరహా వ్యవసాయంగల రైతులకు పశుపాయాలను సమకూర్చవచ్చు.

ఈ విషయంలో ప్రాథమిక కార్యక్రమం పూర్తి అయినది. అనేక షెడూల్డ్ బ్యాంకులు వ్యవసాయ రంగానికి ఋణాలను మంజూరు చేయాలని నిర్ణయించాయి.

తిరువేంకటంలో సంబూద్రిపాద్ వ్యతిరేక నినాదాలు

తిరువేంకటం, అక్టోబరు 23 — ఇక్కడి యూనివర్సిటీ కాలేజీ ఆవరణలో 20 మంది విద్యార్థులు గుమికూడి "ఇ. ఎం. ఎస్. సంబూ దిపాద్ దౌన్ దౌన్" అంటూ నినాదాలు చేశారు.

సంస్కృతం కళాశాల యూనియన్‌కు ప్రారంభోత్సవం జరుపడానికి సమీపంలోనే వున్న వి. కె. టౌన్ హాల్‌కు కారుమీద ముఖ్యమంత్రి శ్రీ ఇ.ఎం.ఎస్ నంబూ దిపాద్ వెడుతూ వుండగా విద్యార్థులు హోరెత్తగా నినాదాలు చేశారు.

కాలేజీ సమీపంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

టిబెట్‌లో తిరుగుబాటు?

హాంకాంగ్, అక్టోబరు 23 — టిబెట్‌లో కమ్యూనిస్టు నైతికదళాల అధీనత పీకింగ్‌పై తిరుగుబాటు జరిపినట్లు తెలుస్తున్నది.

జనరల్ చాంగ్‌కువాన్-హువా అధికారాన్ని కైవసం చేసుకొని సరిహద్దులోని వ్యవహరిస్తున్నారని తెలుస్తున్నది.

పంజాబ్ అసెంబ్లీ ఉపఎన్నికలో ఫ్రంట్ అభ్యర్థి గెలుపు

చండీఘర్, అక్టోబరు 23 — అమృతసర్ జిల్లాలోని తరణ్ తరణ్ నియోజకవర్గంనుంచి సంతాలు అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలో అధికార పక్షమైన యునైటెడ్ ఫ్రంట్‌కు చెందిన శ్రీ మహేందర్ సింగ్ బెహ్లో నేడు ఎన్నికయ్యారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ దిల్‌బాగ్ సింగ్‌పై ఆయనకు 14201 ఓట్లు ఎక్కువ వచ్చాయి.

ప్రధాని ఇందిరా గాంధికి కయిరో విమానాశ్రయంలో స్వాగతం మిస్తున్న ప్రెసిడెంట్ నాసర్

శ్రీమతి గోపల్లవ

గవర్నర్ జనరల్ రాష్ట్రపతి భవనానికి కారులో వెళ్ళారు.

నేపాల్ అభివృద్ధికి ఇండియా సహకారం

కొనసాగగలదని ఖట్మండూలో సన్మానానికి సమాధానమిస్తూ మురార్జీదేశాయి ప్రకటన

ఖట్మండూ అక్టోబర్ 23 —

ఇండియా, ఇబ్బందులు ఎన్ని వున్నప్పటికి నేపాల్ అభివృద్ధి కార్యక్రమాలలో, తాను చేయ లిగినంత సహాయాన్ని కొనసాగించగలదని భారత ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ఉద్ఘాటించారు.

విన్న ఇక్కడ నేపాల్, భారతమైత్రీ సంఘం ఏర్పాటుచేసిన సభలో సమరించిన స్వాగత సన్మానానికి సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ భారతదేశం నేపాల్‌తో ఒక మిత్రత్వాన్ని సాగిస్తూ, నేపాల్ మహత్వాదాలం నుంచి ఎంతో బలాన్ని పుంజుకొన్నదని అన్నారు.

ఉభయ దేశాల లక్ష్యం శాంతి, స్నేహాలు అభివృద్ధియేనని అయన అన్నారు.

ఇండియా నేపాల్‌కంటె పెద్దదేశమైనప్పటికి, దేశ ప్రమాణం, అర్థిక ప్రగతి విషయంలో గాక, స్వతంత్ర దేశాల మధ్య సమానత్వ పాలన లక్ష్యంతోనే కృషి చేస్తున్నదని శ్రీ దేశాయ్ చెప్పారు.

ఉభయదేశాల ప్రజల మధ్య మైత్రీభావం, అవగాహన అభివృద్ధి కావాలని అన్నప్రధాని ఉద్ఘాటించారు. ఉభయదేశాల లక్ష్యం అన్ని దేశాలతో స్నేహంగా వుండాలనేదేనని అయన చెప్పారు.

అయితే, దురదృష్టవశాత్తు, లేనిపోని దురవగాహనను ఈ రెండుదేశాలమధ్య సృష్టించి తద్వారా అసంతృప్తి కొందరు చూస్తున్నారని, అయితే ఈ దేశాల మధ్య మైత్రి అందాలు మరింత దృఢతరం కొనగలదని తాను ఆశ్వసిస్తున్నానని శ్రీ దేశాయ్ వివరించారు.

అంతకు ముందు మైత్రీ సంఘం అధ్యక్షుడు శ్రీ కృష్ణప్రసాద్ రైజల్ శ్రీ దేశాయ్‌కి స్వాగతం చెప్పుతూ, అయిన పర్యటనవల్ల ఉభయదేశాల మధ్య మైత్రి మరింత పటిష్టం కాగలదని ఆశాభావం వెలిబుచ్చారు.

శ్రీ దేశాయ్ గౌరవార్థం నేపాల్ ఉపప్రధాని విందు

నేపాలీ ఉపప్రధాని, విదేశాంగ మంత్రి శ్రీ కీర్తినిధి విష్ణు, భారత ఉపప్రధాని శ్రీ దేశాయ్ గౌరవార్థం గత రాత్రి విందు చేశారు.

ఈ సందర్భంలో శ్రీ విష్ణు ప్రసంగిస్తూ భారతదేశం మరింత అభివృద్ధిచెంది మిక్కిలి ఎటిష్టమైన దేశంగా రూపొందాలని తమ దేశం ఆకాంక్షిస్తున్నదని వివరించారు.

ఇండియా చూపుతున్న మైత్రి భావాన్ని తాము అభినందించకుండా వుండలేమని అయన అన్నారు.

ఇకముందుకూడా ఉభయదేశాల మధ్య సహకారం, సమ్యాదాం మరింత పెంపొందగలదని అయన ఆశాభావం వ్యక్తం చేశారు.

శ్రీ దేశాయ్ తమ ప్రసంగంలో భారత-నేపాలీ దేశాల మధ్య మైత్రి, సహకారం ప్రాముఖ్యాన్ని పరిరక్షించారు.

నేపాలీకు సాధ్యమైనంత సహకారాన్ని అందజేయ గలమని శ్రీ దేశాయ్ మరొకసారి హామీఇచ్చారు.

నేపాల్ నేతలతో శ్రీ దేశాయ్ చర్చలు

ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేపాల్ ప్రధాని ఉప ప్రధానులతో రెండు గంటలకు పైగా, ఉభయదేశాలకు సంబంధించిన విషయాలపైన, అంతర్జాతీయ సమస్యల పైన సంప్రతింపులు జరిపారు.

ఈ సంప్రతింపుల సందర్భంలో అధికారు లెవ్వరూ హాజరుకాలేదు

ప్రధాని శ్రీ థాపా, శ్రీ దేశాయ్‌తో 90 నిమిషాలపాటు ప్రత్యేకంగా సంప్రతింపులు జరిపి మీడియ విలేకరులతో మాట్లాడుతూ తాను ఈ చర్చలవల్ల సంతృప్తి చెందినట్టు తెలియజేశారు.

ఉభయదేశాల మధ్య సంబంధాలు, అంతర్జాతీయ సమస్యలకు సంబంధించిన పెక్కు విషయాలను గురించి తాము చర్చలు జరిపినట్టు శ్రీ థాపా తెలియజేశారు.

అంతకుముందు శ్రీ దేశాయ్ ఉపప్రధాని శ్రీ విష్ణుతో 45 నిమిషాలపాటు చర్చలు జరిపారు

"చైనా బెదురు" ప్రముఖ జర్నలిస్టు వ్యాఖ్య

శ్రీ మురార్జీ దేశాయ్‌కి స్వాగత మిత్తడానికి ఖట్మండూలోని దౌత్య ప్రతినిధులు అందరూ విమానాశ్రయానికి హాజరయ్యారు.

అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, రష్యా, ఇజ్రాయిల్, పాకిస్తాన్, జర్మనీ దేశాలకు చెందిన రాయబారులందరు విమానాశ్రయానికి రాగా, చైనా రాయబార ప్రతినిధి మాత్రం పూర్వకంగా హాజరు కాలేదు

అదే సందర్భంగా ఖట్మండూలోని పత్రికా ప్రతినిధులందరూ విమానాశ్రయానికి వెళ్ళగా న్యూ చైనా వార్తాసంస్థ ప్రతినిధి వెళ్ళలేదు.

ఒక ప్రముఖ ఎడిటర్ జర్నలిస్టు తటస్థంగా వ్యాఖ్యానించారు.

"ఎర్రగుడ్డ ముక్కను చూచి బెదిరిపోయే ఎద్దువలె, చైనావారు, శ్రీ దేశాయ్‌ని చూచి బెదురు తున్నారు."

వివిధ సమస్యలపట్ల వర్ధమాన దేశాలలో సమైక్యతాభావం

అల్జీర్స్ సమావేశాన్ని గురించి దినేశ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ అక్టోబర్ 23 — అల్జీర్స్‌లో జరిగిన వర్ధమాన దేశాల సమావేశంలో అన్ని ప్రాథమిక సమస్యలపట్ల ఏకాభిప్రాయం నెలకొనిందని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేశ్ సింగ్ నేడిక్కడ అన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న ఇండియా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన శ్రీ దినేశ్ సింగ్ నేడిక్కడకు తిరిగి వచ్చారు.

సమావేశంలో ఎట్టి అడంకాలు లేకుండా సాగిపోతున్నట్టు అయన చెప్పారు.

వర్ధమాన దేశాల దృక్పథాలను వివరించే అల్జీర్స్ ప్రకటన ఒకటి రెండు రోజులలో విడుదల కానున్నట్టు శ్రీ దినేశ్ సింగ్ చెప్పారు.

సంపన్న దేశాలతో చర్చలు జరపడానికి ఈ ప్రకటన వర్ధమాన దేశాలకు బలాన్ని చేకూర్చగలదని అయన అన్నారు.

కౌమరాజ్

మద్రాసు, అక్టోబర్ 23 — కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె కామరాజ్ రేపు ఇక్కడి నుంచి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెడుతున్నారు.

కాన్పూరు నగరంలో జరిగిన పెక్కు హత్యలకు, చోరీలకు బాధ్యుడని చెబుతున్న మున్నా జాబిరీను అక్టోబర్ 22వ తేదీ రాత్రి అరెస్టు చేసినట్టు కాన్పూరు వార్త.

దులీప్ ట్రోఫీ

కెంద్రమండలంచే నాలుగు వికెట్లకు 108 పరుగులు

బెంగుళూరు అక్టోబర్ 23 — దులీప్ ట్రోఫీ పోటీలో నేడు చివరి రోజున టీ విరామ సమయానికి కెంద్ర మండలం ఆట్టు నాలుగు వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది

హనుమంత్‌సింగ్ 32 పరుగులతో బ్యాట్ చేస్తున్నాడు. సత్యేంద్ర 31 పరుగులు సాధించాడు. వెంకటరామన్ 19 పరుగులకు రెండు వికెట్లు తీసుకొన్నాడు.

అంతకు ముందు దక్షిణ మండలం ఆరు వికెట్ల నష్టానికి 131 పరుగులు చేసి, తమ రెండవ ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

1967 అక్టోబర్ 24 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ షష్ఠి
షష్ఠి రా॥ 12.48 ఆరుద్ర: రా॥ 2.50
వర్జ్యం ఎ॥ 10.31 నుంచి 12.12 వరకు

1967 అక్టోబర్ 25 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ సప్తమి
సప్తమి: రా॥ 12.44 పునర్వసు: తె॥ 3.24
వర్జ్యం: సా॥ 3.06 నుంచి 4.48 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఇండో - పాక్ సంబంధాలు

మాస్కోలో ప్రధాని శ్రీమతి ఇందిరకు, ప్రధాని కోసిగిన్‌కు జరిగిన సంభాషణల సందర్భంలో ఇండియా పాకిస్తాన్‌ల సంబంధాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. అయితే, మరొకసారి తాష్కెంట్ పద్ధతి సమావేశం జరగాలని ప్రధాని కోసిగిన్ సూచించలేదని శ్రీమతి ఇందిరాగాంధి వెల్లడించారు.

ఇందులో ఆశ్చర్యపడదగిన దేమీలేదు. రష్యన్ ప్రధాని ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య స్నేహ సంబంధాల స్థాపనపట్ల అధికానకి కనబరుస్తున్న సంగతి తెలిసినదే. అందుచేతనే ఆ మధ్య ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ పర్యటన సందర్భంలో నేమి, ఆ తర్వాత శ్రీమతి గాంధి మాస్కో సందర్శన సందర్భంలోనేమి ఆయన ఉభయదేశాల సంబంధాలను గురించి చర్చించారు.

అయితే, ఆయన మరొకసారి ఇండియా పాకిస్తాన్‌ల ప్రభుత్వాధినేతల సమావేశం జరగాలని సూచించక పోవడంలో విశేషమేమీ లేదు. ఇదివరలో కోసిగిన్ స్వయంగా తాష్కెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాధినేతలు ముఖాముఖి సంభాషణలు జరుపుకునే అవకాశాన్ని కల్పించాము. దాని ఫలితంగా ఉభయుల మధ్య ఒక ఒప్పందం వంటిది కుదిరింది. స్నేహ సంబంధాలను నెలకొల్పుకొనడానికి గైకొనవలసినచర్యలను గురించి ఆ ఒప్పందంలో నిర్ణయాలు జరిగాయి. ఈ మేరకు రష్యాప్రధాని కోసిగిన్ శ్రమ ఫలించింది.

కాని, మరొక నెల తిరగకుండానే ఆయన పడిన శ్రమంతా పాకిస్తాన్‌వైఖరి కారణంగా బూడిదలో పోసిన పన్నీరై పోయింది. సైన్యాల ఉపసంహరణకు సంబంధించిన అంశం మినహాయించి మిగతా అన్నిటిపట్ల పాకిస్తాన్ పేచీ పెట్టింది ఇండియాతో సంభాషణలు కొనసాగించడానికి అది విరాకరించింది. తాష్కెంట్ పద్ధానాన్ని కాలదన్ని ఇండియాపై పూర్వం కంటె ఉధృతంగా దుష్ప్రచారం సాగించింది.

అయినప్పుడు మరొక తాష్కెంట్ సమావేశంజరపవలెనన్నఆసక్తి ప్రధాని కోసిగిన్‌కు ఎందుకుంటుంది? అయితే, ఇండియా, పాకిస్తాన్‌ల సంబంధాలు స్నేహ పూర్వకంగా అభివృద్ధి కావాలనిమాత్రం ఆయన తమకోర్కెను విశదం చేశారు. ఈకోర్కెను ఉభయదేశాలకు సమానంగానే ఆయన వెల్లడించారు. అంతకంటె ఆయన ప్రస్తుత దశలో చేయగలిగింది కూడా లేదు.

పాకిస్తాన్‌తో సంబంధాలను మెరుగుచేసుకొనాలన్న ఆతృత ఇండియా మొదటినుంచి ప్రదర్శిస్తూనే వుంది. పాకిస్తాన్ మొండి వైఖరి వల్లనే ఇది సాగిరాకుండలేదు. కాశ్మీర్ వివాదం ముందుగా పరిష్కారం కావాలని దాని షరతు. ఈ షరతును పాకిస్తాన్ అర్థం కాశ్మీర్‌ను తనకు కట్టబెట్టమేనని వేరే చెప్పనక్కరలేదు. ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఇటీవల వ్రాసిన స్వీయచరిత్ర ("ఫ్రెండ్స్, నట్ మాస్టర్స్") లో ఈ విషయాన్ని దాపరికం లేకుండా వెల్లడించారు. పాకిస్తాన్ రక్షణ వ్యవస్థకు, ఆర్థిక వ్యవస్థకు కాశ్మీర్ అత్యావశ్యకమని, ప్లెబిసైట్ జరిగినా మానినా అది తమకు చెందవలసిందేనని ఆయన వాదం. ఈ వైఖరి మారనంతవరకు ఇండియా, పాకిస్తాన్‌ల సంబంధాలు - కోసిగిన్ కోరుతున్నట్టు - అభివృద్ధి కాగల అవకాశం శూన్యం.

మన ఖనిజ సంపద

ఆంధ్రప్రదేశ్ ఖనిజ సంపదకు కొరత లేదు. పెక్కురకాల ఖనిజాలిక్కడ లభిస్తాయని చాలకాలంగా వింటున్నదే. వాటిని గురించి పరిశోధించడం, తవ్వి తీయడం, వినియోగానికి తేవడమే జరగవలసి వుంది.

కేంద్రమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మొన్న న్యూఢిల్లీలో ఒక సందర్భంలో ప్రసంగిస్తూ అగ్నిగుండాల రాగిగనుల ప్రస్తావన తెచ్చారు. అగ్నిగుండాల రాగిగనుల తవ్వకం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం చేపటవచ్చునని ఆయన వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు పదికోట్ల రూపాయల పెట్టుబడి కావలసివస్తుందట. ఒక అమెరికన్ ప్రయివేట్ కంపెనీ సహకారంతో ఈ ప్రాజెక్టు కార్యరూపం ధరించవచ్చునని తెలుస్తున్నది.

ప్రస్తుతం దేశంలో లభించే రాగి మన అవసరాలకు ఏ మాత్రం చాలడంలేదు. అందుచేత విదేశాలనుంచి విశేషంగా రాగిని దిగుమతి చేసుకోవలసి వస్తున్నది. ఏడాదికి 33 కోట్ల రూపాయల విలువగల విదేశీ మారకపు ద్రవ్యాన్ని ఈ దిగుమతుల నిమిత్తం హెచ్చించవలసి వస్తున్నది.

అగ్నిగుండాల వద్ద ఏడాదికి పదివేల టన్నుల రాగిని తవ్వి తీయవచ్చునట ఇలాగే రాజస్థాన్‌లోని ఖేతివద 35 వేల టన్నుల రాగి లభ్యం కాగలదట బీహారులోని రాఖా రాగి నిల్వలున్న మరొక ప్రాంతం వీటిని గురించిన పరిశోధనకు ఇటీవల ఎమానాల ద్వారా సర్వే కార్యక్రమం అమలుజరిగింది ఇంకా జరగవలసిన ప్రాథమిక కార్యక్రమం చాలా వుంది. పరిశోధన పూర్తిఅయిననాడు దేశంలో ఎక్కడెక్కడ రాగి ఎంతెంత లభిస్తుందో తెలియవచ్చు. ఆ తర్వాత గనుల తవ్వకం మొదలైన పనులు జరుగాలి. ఇదంతా చురుకుగా జరగవలసి వుంది. దేశంలో లభించగల రాగి వల్ల మన అవసరాలు పూర్తిగా తీరకపోవచ్చు కాని, విదేశీ మారకపుద్రవ్యాన్ని చాలావరకు ఆదా చేయడానికి కాకి నానాటికి పెరుగుతున్న రాగి అవసరాలదృష్ట్యా కూడా అగ్నిగుండాల ప్రాజెక్టుకంటే వాటిని త్వరితం చేయడం అవసరం.

రసాయన పరిశ్రమలకు ముఖ్యమైన గంధకాన్ని కూడా మనం దిగుమతి చేసుకోవలసి వస్తున్నది. సరియైన పరిశోధనలు జరిపితే ఇది కూడా దేశంలో లభ్యం కాకపోదు. ఒకప్పుడు బ్రిటిష్‌వారు మన దేశంలో పెట్రోల్ పరిశ్రమను ఎక్కిరాకుండా చేయడానికి ఇండియాలో పెట్రోల్ దొరకదని, ప్రపంచంలోని "పెట్రోల్ బెల్"లో ఇండియా లేదని ప్రచారం చేసేవారు. స్వాతంత్ర్యం సిద్ధి తర్వాత ఈ ప్రచారం అసత్యమని తేలిపోయింది. అస్సాం, గుజరాత్ మొదలైనచోట్ల పెట్రోల్ గనులు బయటపడ్డాయి. అందుచేత ఇండియా వంటి విశాల దేశంలో ఎన్నిరకాల ఖనిజాలైనా లభించడానికి అవకాశం వుంది.

ఆంధ్రప్రదేశ్‌లో వజ్రపు గనుల పరిశ్రమకు కూడా విశేషావకాశాలు కలవని మైనింగ్ కార్పొరేషన్ అధికారి ఒకరు ఇటీవల వెల్లడించారు ప్రపంచం మొత్తంలోనే అతిప్రాచీన కాలంనుంచి వజ్రాలకు ఇండియా ప్రసిద్ధికెక్కింది. ఇండియాలో కూడా వజ్రాలకు ఆంధ్రప్రదేశ్ ప్రాంతానిదే అనాదిగా అగ్రతాంబూలం పెక్కుమంది ఇంగ్లీషు కవులు సయితం "డయమండ్ మైన్స్ ఆఫ్ గోల్కొండ" అని తమ కావ్యాలలో ప్రస్తావించేవారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన కోహినూర్ వజ్రం, పిట్ వజ్రం ఆంధ్రప్రదేశ్‌లో లభించినవే. ఇంకా ఎన్నో ప్రసిద్ధికెక్కిన వజ్రాలు కృష్ణానదీతీర ప్రాంతంలో లభించాయి. గుంటూరుజిల్లాలోని కొల్లూరు, కృష్ణాజిల్లాలోని పరిటాల, అనంతపురం జిల్లాలోని వజ్రకరూరు, కర్నూలు జిల్లాలోని బనగానపల్లి మొదలైన ప్రాంతాలలో వజ్రపు జాడలున్నాయని ప్రతీతి. కీర్తిశేషులైన శ్రీ పింగళి వెంకయ్యగారు ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని వజ్రాలను గురించి చాలా పరిశోధనలు చేశారు. అయితే, ఇట్టి పరిశోధనలు ఒకవ్యక్తి చేయగలిగినవికావు. ఆ పని ప్రభుత్వస్థాయిలో జరగవలసివుంది. భారత భూగర్భ పరిశోధన శాఖకు చెందిన ఒక బృందం ప్రస్తుతం వజ్రకరూరువద్ద సర్వే చేస్తుండడం ముదావహ విషయం.

వజ్రాలకు ఆభరణోపయోగమే కాక పారిశ్రామికోపయోగం కూడా వుండడంచేత వాటికి సంబంధించిన పరిశ్రమ ఎంతైనా లాభదాయకం కాగలదు. ఒకప్పుడు ఇండియాలో మాత్రమే అభివృద్ధి చెందిన వజ్ర పరిశ్రమ ఈనాడు ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో కేంద్రీకృతమైవుంది. ప్రపంచంలో వజ్రాల మొత్తం ఉత్పత్తిలో నూటికి 97 వంతులు ఆఫ్రికాలో జరుగుతున్నది. తిరిగి ఇండియాలో వజ్రాల పరిశ్రమను పునరుద్ధరించడానికి విశేష కృషి జరగాలి. ఇండియాలో కూడా వజ్రాల గనులకు పేరుపడినది ఆంధ్రప్రదేశ్ కనుక రాష్ట్రప్రభుత్వం ఈ పరిశ్రమపై ప్రత్యేకశ్రద్ధ వహించడం అవసరం.

కాంగ్రెసు మౌలిక విధానాలు మారినవ?

ఇతర రాజకీయ పక్షంతో చేరి మిశ్రమ ప్రభుత్వాలను ఏర్పాటు చేయరాదని కాంగ్రెసుకార్యవర్గం ఇంతకు ముందు చేసిన నిర్ణయం ఇప్పుడు మారినదా? పశ్చిమ బెంగాల్ కాంగ్రెసును ఎటిష్టంచేసే కృషికి ఆ రాష్ట్రంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగించి యత్నాలకూ పంబంధం లేదని శ్రీ గుల్జారీలాల్ నందా చేసిన వక్తవ్య కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిజాయితీని వ్యక్తం చేస్తున్నదా? పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ వ్యవహారాలను ఎటిలించేవిషయి త్రం నియుక్తుడయిన శ్రీ నందా కలకత్తాలో ఈ వ్యవహారం జరిపించిన తీరులో పరహితంగా వున్నదా? ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాన్ని రద్దు చేసి, దానికి ప్రత్యామ్నాయంగా కార్యనిర్వాహక సంఘాన్ని యేర్పాటు చేయనున్నట్లు ప్రకటన చేసి అధికారం శ్రీ నందాకు వున్నదా? అనే సందేహాలు ప్రజాస్వామిక వాదులకు కలగడం సహజమే.

ఆయా ప్రశ్నలకు సమాధానాలు చెప్పుకునే ముందు ఈ వారకంలో ఇంతవరకు ప్రధాన పాత్ర అయిన శ్రీ నందా స్వభావం సంగతిని గుర్తుచేసుకొనడమవసరం. శ్రీ నందా నిజాయితీ ఎరుగనదానికి సందేహంలేదు కాని, కష్టతరమయినమనిషి శ్రీ నందా వారి పోకడలు ఒక్కొక్కప్పుడు చాలా ఏమాషాగా వుండనవి మన పార్లమెంటరీ వ్యవహారాలను ఎరిగినప్రతి వారికందరి తెలుసును.

ఉదాహరణకు అనేకసార్లు నిజాయితీ దేశీయ వ్యవహారాల మంత్రిఎదనినుంచి వైదొలగుతానని శ్రీ నందా ప్రకటించడము. ఆ తరువాత పార్లమెంటులో ప్రకటనలిచ్చు లా ఆ ప్రతిజ్ఞను తీర్చి శ్రీ నందాను పిలదీసిన సంగతి లోకమంతటికి తెలిసినదే. సత్ప్రవర్తనలోనిది. నిజాయితీ ఎరుగు శ్రీ నందా అని పిలవబడడానికి మాత్రమే ఇవన్నీ ఈ పూర్వరీతిని ప్రస్తావించడం జరిగినది.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ వ్యవహారాల విషయంలో శ్రీ నందా ప్రదర్శించిన వైఖరి ఎరిగి వింతదిగినదిగాను, దేశం మొత్తం మీద కాంగ్రెసు పార్టీ ఎత్తుడిలను మార్చివేసేదిగాను ఉన్నది. పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం తీసుకొన్నట్లు పరిశీలించే ఏమి తప్పు మాత్రమే శ్రీ నందా కలకత్తాకు వెళ్ళవు చే ఆ రాష్ట్ర నాయకులతో సంప్రదింపులు జరిపిన తదుపరి తనకు కలిగిన అభిప్రాయాలను అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గానికి వారు సమర్పించి ఉండవలసినది. కాని శ్రీ నందా అలాచేయలేదు. వ్యక్తిగా లేకపోయిన సమావేశాలలో తన అభిప్రాయాలను. పోనీ సిఫారుసులను ప్రకటించారు. వారు ప్రకటించిన అభిప్రాయాలు తన సిఫారుసులలో కాక సర్వత్రా అలాగే ఉన్నవి ఈ కారణాన కొన్ని సందేహాలు ఎర్పడుతున్నవి. కాంగ్రెస్ కార్యవర్గం తనకు ఇచ్చిన అధికారాలకంటె ఎక్కువ అధికారాలను చలాయించే రకం నాయకుడు శ్రీ నందా కాదు అయితే మరి ఇలా ఎందుకని జరిగింది? శ్రీ నందా కలకత్తాకు బయలుదేరి వెళ్ళకముందే, పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాన్ని రద్దు చేయాలనే నిర్ణయం కేంద్రస్థాయిలో జరిగి ఉన్నదా అనే సందేహం కలుగుతున్నది. ఈ సందేహానికి చాలా అవకాశాలున్నవి. 1. పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో ఇంకా ఉన్నకలు. 2. తన సహచరులలో కొంతమంది పై ఖరీపట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీకి కలిగిన అసంతృప్తి 3. ప్రస్తుత ప్రభుత్వం పట్ల పశ్చిమ బెంగాల్ ప్రజలలో పెంపొందుతున్న అసంతృప్తి. (4) పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుంచి కమ్యూనిస్టులను ఎంత త్వరగా తొలగిస్తే అంత త్వరగా దేశానికి మేలు జరుగుతుందని కేంద్ర నాయకులలో కొందరు చేసిన ప్రకటనలు. (5) బంగ్లా కాంగ్రెసు నాయకుల వైఖరిలో యిటీవల వచ్చిన మార్పు. (6) ప్రదేశ్ కాంగ్రెసు శ్రీ అతుల్యఘోష్ పెత్తనంలో వుండడమే

శ్రీ
వి. ఎస్. అవధాని

పశ్చిమ బెంగాల్‌లో సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసు పరాజయానికి కారణమని కేంద్ర నాయకులలో చాలామంది అభిప్రాయం ఎరుతుండడం.

గురి తప్పినదా?

పశ్చిమ బెంగాల్‌లోని ఫ్రంట్ ప్రభుత్వాన్ని పడగొట్టి పద్ధతులనుసరించరాదని ఆ రాష్ట్ర కాంగ్రెసు నాయకులలో చాలా మంది అనేకసార్లు స్పష్టంగా ఎకటించి వున్నారు. ఫ్రంట్‌లోని ప్రజాస్వామిక పక్షాలే ఎరిసినకలను పడగాహన చేసుకోవాలి. ఉగ్రవాదం వల్ల దేశానికి రాగల ప్రమాదాలను రాష్ట్రంలోని ప్రజలు అర్థం చేసుకుని వారే తమ్మివారణకు పూనుకునే మాటకు కాంగ్రెసు ఓపిక పట్టడం సమంజసంగా వుంటుందని పశ్చిమ బెంగాల్ ప్రజాస్వామికవాదులు అభిప్రాయపడినారు. అట్టి పరిస్థితులలో ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాన్ని రద్దుచేసి కార్యనిర్వాహక సంఘాన్ని నియమించడం ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ అదృష్టాన్ని లేదా ప్రజాస్వామ్యం అదృష్టాన్ని ఏ విధంగా మెరుగుపరచగలుగుతుందో తెలియకుండా వున్నది. ఇట్టి ఎత్తుగడ ఎవరి చేత ఆలోచించి పథకమనుకుందని కేంద్ర నాయకులు ఎలా అభిప్రాయపడినారో? వారు ఈ విధంగా అభిప్రాయపడడానికి ఏయే అంశాలు దోహదపడినవో తెలియదు కాని, శ్రీ నందా కలకత్తాలో ప్రకటించిన అభిప్రాయాల కారణంగా పరిస్థితి మరింత అధ్వాన్నంగా, విక్షతంగా తయారయ్యే ప్రమాదం మాత్రం ఎర్పడినది. కార్యనిర్వాహక సంఘం ఏర్పాటుచేసే ఆలోచనను శ్రీ అతుల్యఘోష్, ఎమ్. కె పాటిల్ వంటి నాయకులు బహిరంగంగా విమర్శించడంతో కొత్త సంకటం పొంచి వుంటుంది.

తెరవెనుక వుండి ఇట్టి ఎత్తుగడను రూపొందించిన కేంద్ర నాయకుల వంగతి ఎలావున్నా శ్రీ నందా మాత్రం అనవసర పమర్శలకు గురికావలసిన విక్షిత స్థితి ఏర్పడినది.

ఇంతకాలం చాలదమోనన్నట్టు కార్యనిర్వాహక సంఘం పద్ధతిని పేరిట కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఇంతవరకు అమోదించలేదు. ఇదంతా ఎ కాంగ్రెస్ నాయకులు ఎంతహాయిరాన వచ్చుతుండగానే మరొక చింత పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ కూడా చాలా హాయిగా వచ్చుకున్నారు. మంత్రివర్గంలోని సహచరులు అజయ్‌ని ఎమర్శిస్తున్నారు. ఇదంతా పెట్రుబడి దారులు చేతు అని మితవాద కమ్యూనిస్టు నాయకులు అభివర్ణిస్తున్నారు. ఇదంతా ఎందుకు జరిగినట్టూ? పశ్చిమ బెంగాల్‌లో ప్రజాస్వామ్యాన్ని ఎరిరక్షి వశవికా? శ్రీ అజయ్ ముఖర్జీని బుజ్జగించి వారు మళ్ళీ కాంగ్రెసులోకి వచ్చేందుకు దోహదపడే ఎర్పాటులను వృద్ధిపరచడానికా?

ఇప్పటికీ రాష్ట్రంలో గణనీయమయిన వర్గం బలీ ఉన్న శ్రీ అతుల్యఘోష్ వర్గంతో బహిరంగంగా తగాదాపడి, వారి వరానికి సముచిత ప్రాతినిధ్యం లేకుండా కార్యనిర్వాహక కార్య నిర్వహణ వర్గాన్ని ఏర్పాటుచేస్తే మాత్రం పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు అధికారంలోకి వస్తుందన్న భరోసా యేమిటి? బంగ్లా కాంగ్రెస్ ఎ. క్రాంతి దళ్‌సు ఇతర ప్రజాస్వామిక పక్షాలను కాదని శ్రీ అజయ్ కాంగ్రెసుతో చేతులు కలుపుకొనాలన్న భరోసా యేమిటి?

ఒకవేళ శ్రీ అజయ్ కలసిరాకపోతే వ్యతిరేక పక్షాలు రాష్ట్ర అసెంబ్లీ మంత్రి డాక్టరు పి సి ఘోష్‌ను అడ్డం పెట్టుకొని వ్యవహారం జరిపించ వచ్చునని కేంద్ర నాయకులు అభిప్రాయపడి వుంటే అది పెద్ద పొరపాటే అవుతుంది. ఎందుచేతనంటే (1) కాంగ్రెసేతర సహకరించడానికి డాక్టర్ ఘోష్ సిద్ధంగా లేకపోవడానికి చాలా మాధనలున్నవి (2) బహిరంగంగా కమ్యూనిస్టులతో తగదాపడితే రాష్ట్రంలో శాంతి భద్రతలకు చెడువు జరుగుతుందని డాక్టర్ ఘోష్ వంటి పశ్చిమ బెంగాల్ నాయకులందరికీ తెలుసు.

బోటిలిస్టులు కాంగ్రెసితో ఎటూ సహకరించడు. కమ్యూనిస్టులు సహకరించే సంగతే లేదుగదా! బంగ్లా కాంగ్రెసు కాంగ్రెసితో సహకరించే సంగతి అనుమానంగానే వదిలేసి, ఇండిపెండెంట్లు చెప్పుకోతగినంత సంఖ్యలో లేరు. ఇట్టి పరిస్థితిలో శ్రీ అజయ్ ముఖర్జీ కేమి చేయగలరు? ఇప్పటికే వారిని వారి అనుయాయులు, సహచరులు విమర్శిస్తున్నారు. స్వసక్తితో తగాదా పడి శ్రీ అజయ్ బయటికి వస్తే, కాంగ్రెస్ అందదండలలో తను ముఖ్యమంత్రి కాలేకపోతే రెంటికీ చెడిన వారవుతారు కదా! ఇంత సమాచారమయిన ఈ సమస్యను ఇంత దుందుడుకుగా ఎందుకని కాంగ్రెస్ నేతలు రచ్చకెక్కించారో తెలియకుండా వున్నది.

"ప్రజాస్వామ్యానికి నిచ్చెనలు లేవు"

పశ్చిమ బెంగాల్‌లో ప్రజాస్వామ్యాన్ని నిరిరక్షించడం కాంగ్రెస్ పెద్దల అభిమతమయితే ఆ లక్ష్యాన్ని సాధించే ఉపాయమిది కానేకాదని వారు గ్రహించడమవసరం. సాధించాలని ఉద్దేశించే లక్ష్యం లక్షణాలు సూచనగానయినా అందుకు ఉపయోగించే ఉపాయాలలో వ్యక్తంకావాలి గదా?

కొంతమంది మరొక విధంగా అభిప్రాయపడుతున్నప్పటికీ శ్రీ అతుల్యఘోష్‌ను, వారి వర్గాన్ని నిర్లక్ష్యంచేసి పశ్చిమ బెంగాల్‌లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం వాస్తవ రాజకీయ పరిణతులలో సాధ్యమా? వ్యక్తిగతంగా శ్రీ ఘోష్‌లో లోపాలుంటే వుండవచ్చు. కాని, కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాల దృష్ట్యా వారితో, వారి వంతో తగాదాపడడం ప్రజాస్వామ్యానికి దోహదపడదని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సాలలో ఎకరం కాలేదా?

అలాకాక ఏదో ఒక వర్గానికి అధికారం కలుపెట్టాలనే ఉద్దేశంతో ఇట్టి ఎత్తుగడలను అమలుజరిపితే, పర్యవసానాలు ఇలాగే ఉంటాయి "నమ్మదగిన వాంచరో గాలిపాటు మనుషులెరో" కాంగ్రెసు నాయకులకు తెలియకపోవడమే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసుప్రజాయితీకి ప్రధాన కారణమని ఒకగొంతుకయి ఎలిగిపడుతున్నారు.

ప్రజాస్వామ్యానికి నిచ్చెనలవంటి దగ్గర దోవలేమి లేవు. కీర్చ అవసరం. కార్యదీక్షత అవసరం ప్రజలతో సాన్నిహిత్యమవసరం. ప్రజల బాధలను అవగతం చేసుకొనడ మవసరం. ఈ సూత్రాల నేమి పాటించకుండా కాంగ్రెసునేతలు "ప్రజాస్వామ్యం — ప్రజాస్వామ్యం" అని అడపాదడపా అంటున్నారేమో!

ఆయా అంగాలన్నింటిపీ కాంగ్రెస్ కార్యవర్గం చర్చిస్తుంది. ఈ మాత్రం తెలియని నాయకుడు కాదు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్. ఇసుమంతేని నాయకులవలె పశ్చిమ బెంగాల్ సమస్యను పరిశీలిస్తే రాగం పరిశీలనలు వీడక అప్పుడే కప్పస్తున్నవి. పశ్చిమ బెంగాల్‌లో జరగబోయే పరిణామాల ప్రభావం మరికొన్ని ఇతర రాష్ట్రాలమీద ఉండవని మన నాయకులకు తెలియదా?

జనవాక్యం

"స్పిరిట్ లైసెన్సులను తిరిగి ఇవ్వాలి"

మూడు నెలల నుంచి స్పిరిట్ దొరకడం లేదు. మెడికల్ షాపులలో డాక్టరు చీటీ కలిగిన వారికి మందు రద్దు చేశారని చెబుతున్నారు. శస్త్ర చికిత్సను నిర్వహించునప్పుడు పేరిలైజేషనకు ఇథనిల్‌ను ఇవ్వడానికి స్పిరిట్ చాలా అవసరం.

అమృతలూరు ఇది కత్యావసర వస్తువు. దీనిని ప్రభుత్వం పేరొక పద్ధతిగా భావించి ఎత్తివేయడం జరిగింది. అందుకు సంబంధించిన అధికారుల దృష్టిని జరిపి, అవసరమయిన చర్యలను గైకొనవలసిందిగా కోరుతున్నాను.

డాక్టరు కె వి. ఆర్ చౌదరి,
మచిలీపట్నం

తెలుగు "సాహిత్య పీఠాన్ని" గుర్తింపు

మూడు సంవత్సరాలనుంచి అఖిల భారత సాంస్కృతిక సాహిత్య సమ్మేళనం వారు తెలుగు సాహిత్య పరిషత్తులను ఆంధ్ర-ఆంధ్రేతర ప్రాంతాలలో నిర్వహిస్తున్నారు. తెలుగు "సాహిత్య పీఠాన్ని" ఉస్మానియా యూనివర్సిటీవారు మి. టి. ఎల్ ఆంధ్ర యూనివర్సిటీవారు "భాషాసంగీతాల స్థాయిని పెంచి వున్నదని ఎందరుల అభిప్రాయం. ఈ పరిషత్తులో పాల్గొన్నవారు పెక్కుమంది ఉన్నారు.

ప్రభుత్వం ఈ పరిషత్తులను గుర్తించి, ఉన్నత పాఠశాలల తెలుగు ఎందరుగా పరిగణించవలెనని, ఉపాధ్యాయులైన వారిని ఎందరి శిక్షణకు అనుమతించవలెనని కోరుతున్నాను. ఎక్కువ జ్ఞాన్యం చేయక వెంటనే ఏర్పాటు గైకొనవలెనని కోరుతున్నాను.

జీతాలు అందని ఉపాధ్యాయులు

నెల్లూరు ఎడుణ ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు మునుపు మూడు నెలల క్రితం జరిగిన నెల జీతాలు మాత్రం ముట్టినవి. అతర్వాత అగస్టు, సెప్టెంబరు నెలల జీతాలు ఇంతవరకు రాలేదు. అక్టోబరు నెల కూడ పూర్తికావస్తున్నది. ఇంతవరకు జీతాలు రాక ఉపాధ్యాయులు బాధపడుతున్నారు.

ఆగస్టు, సెప్టెంబరు నెలల టీరింగ్ గ్రాంటు ఓటు మాత్రం వచ్చాయి. ఓట్లలు తీసికొని బ్యాంకుకి వెడితే బిల్లెటు అలాట్‌మెంటు రాలేదని, డి ఇ ఓ గారి వద్ద నుంచి స్లిప్పు అలాట్‌మెంటు లేదని అక్కడి ఎణలు తెలపడమే గాక ఓట్లలు మారలేదు.

ఉపాధ్యాయులు పండుగల విషయం అలా వుంచి. దిన దైనందినులు కూడ జరుపుకొనలేక యాతనలు పడుతున్నారు. ప్రభుత్వంవారు పేద ఉపాధ్యాయుల మొర వినకుండి, వెంటనే వారి జీతాలను విడుదల చేయడానికి తగు ఏర్పాట్లు చేయవలెనని కోరుతున్నాను.

పాముల కృష్ణమూర్తి,
కార్యదర్శి, ప్రాథమికోపాధ్యాయ సంఘం
నెల్లూరు.

"విద్యార్థులు సంస్థాగత కార్యక్రమాలను చెపట్టాలి"

కామరాజ్ విజ్ఞప్తి

నెల్లూరు, అక్టోబర్ 23— సాంఘిక అసమానత్వాలను తొలగించడానికి దేశంలోని యువకులు విద్యార్థులు సేవా కార్యక్రమాలను చేపట్టాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ విన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సమయంలో విద్యార్థులలో సాంఘిక సేవ బయలనే చైతన్యం పెరగడం ముదావహమని ఆయన అన్నారు.

ప్రభుత్వ ఆర్ట్సు కాలేజి సాంఘిక సేవా శాఖకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ కామరాజ్ పై విజ్ఞప్తి చేశారు.

స్వరాజ్యం వచ్చిన అనంతరం దేశం బహుముఖంగా అభివృద్ధి చెందిందని ముఖ్యంగా విద్యారంగంలో అది ఎక్కువ పురోగతివృద్ధిని సాధించినదని ఆయన అన్నారు.

విద్యా ప్రమాణాలు పడి పోతున్నాయనే ఆరోపణను ప్రస్తావించి దానికి విద్యార్థుల సంఖ్య పెరగడమే కారణమని శ్రీ కామరాజ్ అన్నారు. విద్యార్థుల సంఖ్య పెరిగినంతగా ఉపాధ్యాయుల సంఖ్య పెరిగకపోవడంవల్ల ప్రతి విద్యార్థివల్ల ఉపాధ్యాయుడు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం సాధ్యం కావడం లేదని ఆయన అన్నారు

జీవితంలో విజయం సాధించడానికి కఠిన పరిశ్రమ, ఆత్మ పర్యవేక్షణ అవసరమని ఆయన అన్నారు. విద్యాసంస్థలు విద్యార్థులకు వారి భవిష్యత్తు జీవితానికి సంబంధించిన శిక్షణ ఇవ్వడమే కాక సమాజానికి ఉపయోగపడే పౌరులుగా రూపొందించాలని ఆయన అన్నారు.

ఇండియాలో మొదటి దాత్య వ్రతవిధి శ్రీ ఎ. ప్రారీ అక్టోబర్ 21 వ తేదీన మద్రాసులో విశేషరీతిలో మాట్లాడుతూ, ఇండియా నుంచి సైకిళ్ళను, కొన్ని రకాల యంత్రాలను కొనుగోలు చేయడానికి తమ దేశం సంసిద్ధంగా వున్నట్టు తెలియజేశారు.

వలువు పద్ధతిపై ఖాదీ నిల్వల అమ్మకం

-ఆంధ్రప్రదేశ్ బోర్డు నిర్ణయం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 23—

రాష్ట్రంలో 60 లక్షల విలువ మేరకు వున్న ఖాదీ వస్త్రాల నిల్వలను వాయిదాల పద్ధతిలో అమ్మడానికి ఖాదీ బోర్డు మేనేజింగ్ కమిటీ నేడు నిర్ణయించింది.

రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ వి విగురుమూర్తి ఈ విషయాన్ని ఎత్రికలవారికి నేడు తెలియజేశారు ప్రభుత్వోద్యోగులు ఇతర సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు వాయిదాల పద్ధతిపై ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేయడానికి అర్హులని ఆయన చెప్పారు.

ఇదికాకుండా గాంధీ జయంతి సందర్భంగా ఖాదీ వస్త్రాలకు 20 శాతం రిబేటు పై అమ్మడం జరుగుతుంది ఈ రిబేటు పొడిగింపు నవంబరు రెండవ తేదీ వరకు లభ్యమౌతుంది.

స్నేహహస్తంతో అధికారభాషాబిల్లు

వెంటనే చట్టం చేయాలని శ్రీ కామరాజ్ విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబర్ 23 — సహ అధికార భాషగా ఇంగ్లీషు కొనసాగింపుపై స్వర్గీయ ప్రధాని నెహ్రూ ఇచ్చిన హామీని చట్టపర అధికార భాషాబిల్లును త్వరలో చట్టం చేయాలని కాంగ్రెసు అధ్యక్షుడు కె. కామరాజ్ విజ్ఞప్తి చేశారు.

జాతీయ ధ్యాత్మిక అభివృద్ధిమండలి ప్రథమవార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ శ్రీ కామరాజ్ ఈ బిల్లు ఆమోదించడానికి పార్లమెంటు నిర్ణయాన్ని అల్లారిపోలేదని అన్నారు.

భాషా సమస్యపై చర్చిస్తే డి. ఎం. కె వంటి రాజకీయ పక్షాలు ఈ వి

హరియానా మంత్రివర్గ పతనం తప్పదా!

నలుగురు జనసంఘం ఎం. ఎల్. ఎ. ల రాజీనామాతో సంక్షోభ పరిస్థితి

న్యూఢిల్లీ, అక్టోబర్ 22—

జనసంఘానికి చెందిన నలుగురు శాసన సభ్యులు అధికార పక్షమైన సంయుక్త విధాయక్ దళ్‌కు రాజీనామా ఇచ్చి కాంగ్రెసులో చేరడంతో హరియానా మంత్రివర్గం తీవ్ర రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది.

హరియానా శాసనసభలో మొత్తం 79 మందిలోను సంయుక్త విధాయక్ దళ్‌కు 43 మంది సభ్యులు మద్దతిస్తున్నారు. నలుగురు సభ్యులు రాజీనామా చేయడంతో దాని బలం ఇప్పుడు 39 కి పడిపోయినది.

నిన్నటి గొప్పలో దళరి ఓంప్రకాశ్ శ్రీ బన్వారీలాల్ ఠక్కర్, శ్రీ రణధీర్‌సింగ్, శ్రీ లక్ష్మీచందర్ తాము జనసంఘానికి రాజీనామా యిచ్చి కాంగ్రెసులో చేరుతున్నట్టు ప్రకటించారు.

వీరు కాంగ్రెసులో చేరడంతో శాసన సభలో కాంగ్రెసు పార్టీ బలం 31 నుంచి 35కు పెరిగింది.

దళరాల్ వర్గానికి చెందిన అయిదుగురు సభ్యులు కూడా కాంగ్రెసులో చేరవచ్చునని విశ్వసనీయంగా తెలియవచ్చింది. నేటి పరిణామాలతో దళరాల్ వర్గానికి చెందిన ప్రతినిధి కూడా హాజరయ్యారు.

"శ్రీ భగవద్దయాళ్‌కు మాకు తిరుగు లేని నాయకుడు" అని ఆయన ప్రకటించారు.

పత్రికాగోష్ఠికి హాజరయిన మాజీ ఉప ముఖ్యమంత్రి భరతీరామ్ మాట్లాడుతూ "ఇప్పుడు ముఖ్యమంత్రి శ్రీ రావు బీరేంద్ర సింగ్ తాను రాజీనామా యివ్వడమో లేదా శాసనసభలో ఓడిపోవడానికి సిద్ధపడుటమో నిర్ణయించుకోవాలి" అని అన్నారు.

మరొక మూడు రోజులలో సంయుక్త విధాయక్‌దళ్ నుంచి వెళ్ళిపోయే సభ్యుల జాబితాను ప్రకటించగలమని ఆయన అన్నారు.

హరియానా దళ్‌కు చెందిన కొందరు సభ్యులు కాంగ్రెసులో చేరవచ్చునని తెలుస్తున్నది. హరియానా దళ్‌కి 28 మంది సభ్యులున్నారు.

రెండవ జాబితాలో ముగ్గురు మంత్రులు కూడా వుండవచ్చునని తెలుస్తున్నది.

శ్రీ రావుబీరేంద్ర సింగ్ మంత్రి వర్గం మెజారిటీ సభ్యుల విశ్వాసాన్ని కోల్పోయినదని, ఆయన ఇంకెంతమాత్రం అధికారంలో వుండడానికి అనుమతించమని శ్రీ భరతీరామ్ అన్నారు.

త్వరలో శాసనసభను సమావేశపరచవలసినదిగా కోరగలరని తెలుస్తున్నది.

ప్రతిపక్షమైన కాంగ్రెసు బలం గవర్నరు ముందు ప్రదర్శించడం జరగగలదని తెలుస్తున్నది.

మురతకరకం ధాన్యంపై కంట్రోల్ తొలగించుట జనసంఘం నాయకులు బాధ్యులని ఆ పథకాన్ని వర్తకులు కోట్లు అర్జించడానికి తద్వారా జనసంఘం నుంచి రాజీనామా యిచ్చిన నలుగురు సభ్యులు పేరొక ప్రకటనలో ఆరోపించారు.

ముఖ్యమంత్రి వ్యాఖ్య

నలుగురు జనసంఘం సభ్యులు రాజీనామా యిచ్చిన వార్తను తాను విశ్వసించడంలేదని హరియానా ముఖ్యమంత్రి శ్రీ రావు బీరేంద్రసింగ్ అన్నారు.

ఏ పరిస్థితిలో వారు సంతకాలు పెట్టినదీ తనకు తెలియదని అన్నారు.

యు. పి. సంక్షోభం పరిష్కారానికి నూతన పథకం

లక్నో, అక్టోబర్ 22— ఉత్తర ప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్‌లోని వివిధ పార్టీల ప్రతినిధులు నేడు సమావేశమయి యు. పి. రాజకీయ సంక్షోభం పరిష్కారానికి ఒక పథకాన్ని రూపొందించారు.

ఈ పథకం ప్రకారం కరీప్ పంట కాలంలో పన్నిన భూమిశిస్తులో సగభాగం రైతుల సహాయనిధి ఏర్పాటును పరిశీలించడానికి అంగీకరించారు.

ఈ రూపంలో రైతుల సహాయ నిధికి 3.50 కోట్ల రూపాయలు రాబడుతుందని, మరొక 1.75 కోట్లు ముఖ్యమంత్రి దీక్షకు నిధి నుంచి సమకూర్చాలని కూడా ఆ పథకంలో సూచించడం జరిగింది.

రైతుల సహాయ నిధి నుంచి నామమాత్రం వడ్డీపై ఋణాలు ఇస్తారు.

ఈ పథకాన్ని ఎస్. ఎస్. పి. వర్గాలు ఆమోదించినది లేదని ఇంకా స్పష్టంగా తెలియడం లేదు. మితవాదక్యూనిస్టులు ఆమోదించారని తెలుస్తున్నది. యు. పి. రాజకీయ సంక్షోభం పరిష్కారానికి ఈ పథకం ప్రతిపాదికపై ఢిల్లీలో ఎస్. ఎస్. పి. కమ్యూనిస్టు నాయకులతో జనసంఘం నాయకులు చర్చలు జరుపుతారు.

ఎస్. ఎస్. పి. మంత్రుల రాజీనామా

ఎస్. ఎస్. పి. మంత్రులు రాజీనామా మొన్న 20 వ తేదీ నుంచి అమలులోకి వచ్చినట్టు శ్రీ మధులిమయే ప్రకటించారు.

పరిస్థితిలో మార్పులేదని ఆయన అన్నారు. రాజీనామాలు ప్రతిపాదించినవారు వివరమైనట్టు ఆయన తెలిపారు.

భారతదేశంలో అణ్వాయుధ ఉత్పత్తి

రక్షణవ్యయంలో 30 శాతాన్ని ప్రత్యేకిస్తే, ప్రారంభించవచ్చునని అంచనా

న్యూయార్క్, అక్టోబర్ 23—

ప్రస్తుతం అణ్వాయుధ శక్తికల అయిదు రాజ్యాలు కాక మరొక ఆరు దేశాలు అణ్వాయుధాలు ఉత్పత్తి చేయగల సాధనసంపత్తిని సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగివున్నాయి.

భారత దేశం అణ్వాయుధాలను ఉత్పత్తిచేయడానికి రక్షణ బడ్జెట్‌లో సాలీనా 30 శాతంకాని, లేక తాను ఉత్పత్తిచేయదలచే అణ్వాయుధాలబట్టికాని ఎక్కువ మొత్తాన్ని కేటాయిస్తే చాలును.

అణ్వాయుధాల ప్రభావాన్ని గురించి సమితి ప్రధాన కార్యదర్శికి అందచేసిన నివేదికలో 12 మందికల శాస్త్రీయ నిపుణుల బృందం ఈ సమాచారాన్ని తెలిపింది.

తగినంత అణ్వాయుధశక్తిని సమకూర్చుకొనడానికి ఈ ఆరు రాజ్యాలు నది సంవత్సరాల కాలం పాలీనా 17 కోట్ల డాలర్లను అదనపు పెట్టుబడి భారీగా అణ్వాయుధాలను ఉత్పత్తి చేయదలిస్తే 66 కోట్ల డాలర్లను సాలీనా అదనపు ఖర్చుచేయాలి.

భారతదేశంకాక అణ్వాయుధాలను తయారుచేయగల శక్తికల ఐదు రాజ్యాలుపశ్చిమ జర్మనీ, కెనడా, ఇటలీ, బెల్జియం, స్వీడెన్ ప్రస్తుతం అణ్వాయుధ సంపత్తికల దేశాలు రష్యా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు చైనా, ఈ నిపుణులు బెల్జియం, బ్రిటన్ ఫ్రాన్సులలో అణ్వాయుధ కార్యక్రమ ఉత్పత్తి వ్యయాన్ని గురించి కూడా దృష్టి సారించారు.

అణ్వాయుధాల ఉత్పత్తితోపాటు ఆ ఆయుధాలను ప్రయోగించే సాధనాల తయారీకి చేయవలసిన వ్యయం, ప్రస్తుతం ఈ దేశాలు చేస్తున్న రక్షణ వ్యయం, విద్య, ఆరోగ్యం ఇతర విద్యలపై చేస్తున్న వ్యయం గురించి సమితి ప్రధాన కార్యదర్శికి అందచేసిన నివేదికలో వివరాలను ఇచ్చారు. అణ్వాయుధ తయారీ శక్తికల ఆరు దేశాలు తమ సాంకేతిక వనరులలో అధిక భాగం విద్యాదాత్మక వనరుల నుంచి మళ్ళించకుండానే సాలీనా అదనంగా 17 కోట్ల డాలర్లు వ్యయం చేసి తగిన మోతాదులో అణ్వాయుధాలను తయారుచేసుకోవచ్చు.

ముప్పదినుంచి 50 జెట్ బాంబర్లను ఒక్కొక్కదానిలో 3 వేలకిలోమీటర్లదూరం వెళ్ళే 50 మధ్యరకం మిసైలీలను కలిగి వుంటే తగుమాత్రం అణ్వాయుధ శక్తి కలిగివుంటుందని ఈ నిపుణులు అంచనా వేశారు.

అణ్వాయుధాలు తయారుచేయడంవల్ల సంప్రదాయకమైన అయుధాల అవసరత తగ్గదోదని, రెండూ అవసరమవుతాయని ఈ నిపుణులు అభిప్రాయ పడినారు.

ఒక్కొక్క అణ్వాయుధం తయారీకి ఎంత ఖర్చయ్యేదీ అంచనావేశారు. అణ్వాయుధాల ఉత్పత్తి కార్యక్రమంపై సమితి లేఖపోతే ఈ పోటీ నిరంతరం పెరిగి ప్రపంచానికి ప్రమాదం పెరుగగలదని వారు హెచ్చరించారు.

ఉత్తరప్రదేశ్ రాజకీయాలు

మంత్రివర్గం సంక్షోభం పరిష్కారానికి ప్రయత్నాలు

6.25 ఎకరాలపై రెండవ పంట నుంచి సగంశిస్తుకు ముఖ్యమంత్రి సుముఖత

న్యూఢిల్లీ, అక్టోబర్ 23—

ఎస్. ఎస్. పి., జనసంఘం, జనకాంగ్రెసు నాయకులు నేడిక్కడ జరిపిన చర్చల ఫలితంగా మంత్రుల రాజీనామాలను పురస్కరించుకొని ఏర్పడిన యు పి రాజకీయ పరిస్థితి పరిష్కరింపబడే అవకాశాలున్నట్టు తెలుస్తున్నది.

సంప్రతింపులలో శ్రీయుతులు ఎస్.ఎం. జోషీ, మధులిమయే రాజ్‌నారాయణ్ (ఎస్.ఎస్.పి.), బంగారీ, బనారసీ దేశ్‌ముఖ్ (జనసంఘం), యు పి, రెవిన్యూ మంత్రి ఉదిత్‌నారాయణ్‌శర్మ (జనకాంగ్రెస్) పాల్గొన్నారు.

శ్రీ శర్మతో పాటు నేడు ఉదయం ఇక్కడకు వచ్చిన జనసంఘం నాయకులు నిన్న లక్నోలో రూపొందించిన కొత్త రాజీ పథకాన్ని ఎస్. ఎస్. పి. నాయకులకు వివరించారు.

ఈ కొత్త రాజీపథకం ప్రకారం రెండవ పంటనుంచి 6.25 ఎకరాల మీద పగం భూమిశిస్తును రద్దు చేయడానికి ముఖ్యమంత్రి సంసిద్ధతను వెలిబుచ్చినట్టు ఎస్. ఎస్. పి. నాయకులు ఒకరు తెలియజేశారు. మొదటి పంటకు సంబంధించినంత మేరకు ఇవివరకే వసూలు జరిగిపోయినందున రైతులకు గిట్టుబాటుగా లేని భూముల మీద వసూలుచేసే శిస్తులో సగాన్ని వీరు రైతుల సౌకర్యార్థం వినియోగించేందుకు ఒక ప్రత్యేక నిధిగా ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు. అయితే రెండు రూపాయలు చెల్లించే భూముల మీద శిస్తును పూర్తిగా రద్దుచేయడానికి ఆయన అంగీకరించలేదు.

కాని రెండు రూపాయల శిస్తుగల భూములమీద పూర్తి శిస్తు రద్దుచేయడమనేది జనసంకార్యక్రమంలో భాగంగా ఉండడమేగాక ఎస్. ఎస్. పి. కోరుతుంచే సూచనలలో ఒకటని, అందుచేత దానిని పూర్తిగా రద్దు చేయాలని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు కోరుతున్నారు.

డాక్టర్ రామమనోహర్ లోహియా అంతిమ ఘడియలలో కూడా ఈ విషయం ఆయన్ని కలవరపెట్టిందనే విషయాన్ని గమనించవలసిందిగా వారు జనసంఘం, జనకాంగ్రెసు నాయకులను కోరారు.

అంతేగాక గత జూన్‌లో పార్టీనాయకుడు శ్రీ ఉగ్రసేనకు వ్రాసిన లేఖలో ముఖ్యమంత్రి ఈ కొత్తకు అమోదం తెల్పాడని కూడ వారు ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చారు.

ముఖ్యమంత్రి గనుక దాన్ని ఆమోదించితే తమ వార్డి అందుకు వ్యతిరేకం చెప్పదని జనసంఘం నాయకుడు శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ ఎస్. ఎస్. పి. నాయకులతో చెప్పారు.

జనసంఘం నాయకుడు శ్రీ గంగాభక్త సింగ్ ఇదివరకే ఈమేరకు తన అంగీకారం తెల్పినందున రెండు రూపాయల శిస్తురద్దుకు జనసంఘం వ్యతిరేకించదని శ్రీ దేశ్‌ముఖ్ చెప్పారు.

జనసంఘం నాయకుడు హామీ ఇచ్చిన దృష్ట్యా తమపార్టీ (జనకాంగ్రెసు) ఈ విషయంపై కొత్తగా అలోచించవలసి ఉండదని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ ఉదిత్‌నారాయణ్‌శర్మ అన్నారు.

దీనెన్యూలను విడుదలచేసే విషయం కూడా ఈ సందర్భంలో దర్శకు వచ్చింది. కాని ఈ విషయంలో ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఏదీ ఇవ్వలేదని తెలుస్తున్నది.

ఖండసారి పరిశ్రమ

ప్రత్యేక పరిశోధనా సంస్థను ఏర్పాటు చేయాలని హైదరాబాద్ సభ సూచన

హైదరాబాద్, అక్టోబర్ 23—

రాష్ట్రంలో ఖండసారి చక్కెర పరిశ్రమ అభివృద్ధికి లక్నోలో వున్న పరిశోధనా సంస్థ పద్ధతిలో ఒక పరిశోధనాసంస్థను ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ, ఆంధ్రప్రదేశ్ ఖండసారి చెక్కెర ఉత్పత్తి దారుల సర్వసభ్య సమావేశం ఒక తీర్మానం చేసింది.

నేడిక్కడ జరిగిన ఈ సర్వసభ్య సమావేశంలో పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ ప్రతాప్‌రెడ్డి, విశాఖ చక్కెర ఫ్యాక్టరీ మానేజింగ్ డైరెక్టర్ శ్రీ జి. వి ఎస్, మజీ ప్రసంగాలు చేశారు.

శ్రీ మజీ ప్రసంగిస్తూ ప్రభుత్వ రంగంలో చక్కెర పాకరీలకు తోడ డవలసిందిగా ఖండసారి చక్కెర ఉత్పత్తిదారులకు హితవు చెప్పారు.

శ్రీ ప్రతాప్‌రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఖండసారి చక్కెర ఉత్పత్తి వ్యవసాయ శాఖ కాని, ప్రభుత్వ పారిశ్రామిక యంత్రాంగం కాని వ్యతిరేకించడంలేదని చెప్పారు. ఖండసారి చక్కెర పరిశ్రమకు ప్రోత్సాహం, తోడ్పాటు ఇవ్వవలసిన అవసరం వున్నదన్నారు.

రాష్ట్రంలో ఖండసారి చక్కెర పరిశ్రమకు వున్న ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తించినదిన్నారు.

రాష్ట్రంలో మొలాసెస్ బాగా గిరాకీ వున్నందున, ప్రతి జిల్లాకు మొలాసెస్‌ను ఖండసారి చక్కెర ఉత్పత్తిదారులు సరఫరా చేయాలని అన్నారు.

సర్వసభ్య సమావేశానికి శ్రీ కిషన్‌లాల్ అధ్యక్షతవహించారు.

చక్కెర ఫ్యాక్టరీలతోబాటు ఖండసారి చక్కెరను ఉత్పత్తిచేయడానికి ఖండసారి చక్కెర ఉత్పత్తిదారులకు అనుమతి యిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి హామీయిచ్చి వున్నారని, కాని, చక్కెర ఫ్యాక్టరీల ఎదిమికులలోవున్న ఖండసారి చక్కెర ఉత్పత్తిదారులు ఖండసారి చక్కెర ఉత్పత్తిచక్కెరఫ్యాక్టరీలు చెరకు అడడం ప్రారంభించిన 15 రోజుల తర్వాత ప్రారంభించాలని అదేశిస్తూ ఒక లేఖను అక్టోబర్ 18వ తేదీన తమకు పంపించారని కమిషనర్ అన్నారు. ఈ దర్యాప్తు పూర్తయితే సహాయానికి పరిష్కారమని. ఖండసారి చక్కెర పరిశ్రమ ఉత్పత్తిదారులకు బాగా నష్టం తెచ్చిపెట్టినదని ఆయన అన్నారు.

అనంతరం సమావేశం పైన పేర్కొన్న విధంగా తీర్మానం చేసింది. ఎనిమిది ఎన్నికలు జరిగాయి

అధ్యక్షుడుగా శ్రీ వి కిషన్‌లాల్, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ. రామచంద్రారెడ్డి, శ్రీ ఎం. విశ్వనాథం, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎం. పి. కోశాధ్యక్షుడుగా శ్రీ పోకర్‌మల్ అగర్వాల్ ఎన్నికైనారు.

వచ్చే పార్లమెంటు సమావేశంలోనే అధికార భాషా బిల్లు

చర్చకు వచ్చే అవకాశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 23— మద్రాసుకు చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ అర్. టి. పార్థసారథి నిన్న ఉదయం ప్రధానిని కలుసుకొని అధికార భాషా బిల్లు పార్లమెంటు శీతాకాల సమావేశంలో నే ఆమోదింపబడాలని. అందుకు హిందీయేతర ప్రాంతాలలోని ప్రజలు, ముఖ్యంగా తమిళనాడు వాసులు హర్షిస్తారని చెప్పారు.

ఈ బిల్లు వచ్చే పార్లమెంటు సమావేశంలోనే చర్చకు రావచ్చునని శ్రీమతి ఇందిరా గాంధీ చెప్పినట్లు తెలుస్తున్నది.

తమిళనాడు ప్రజలపై హిందీని రుద్దే సమస్య లేదని. అయితే, ఇతర రాష్ట్రాలు హిందీని అమోఘించడాన్ని తమిళనాడు అర్థంతరం పెట్టకూడదని ప్రధాని చెప్పినట్లు శ్రీ పార్థసారథి తెలియజేశారు.

మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లు హిందీ ప్రవేశ పెట్టడానికి సమ్మతించగా, మద్రాసు మాత్రమే అందుకు అనుమతి తెలిపిందని ప్రధాని అన్నట్టు తెలుస్తున్నది.

మద్రాసు ఇంగ్లీషునే కొనసాగించవచ్చునని, అయితే దేశంలోని ఇతర ప్రాంతాలపై ఏ రాష్ట్రానికి వీలో అధికారంలేదని ప్రధాని వ్యక్తం చేశారట.

శ్రీ పార్థసారథి మొన్న ఉప ప్రధాని మురార్జీ దేశాయి, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్‌లను కూడా కలుసుకొని భాషా సమస్యపై చర్చలు జరిపారు.

రైల్వే ఉద్యోగులకు ప్రమోషన్‌ల అవకాశాలు

శ్రీ పునాచా వివరణ

గౌహతి, అక్టోబర్ 22— రైల్వేమంత్రి శ్రీ సి. ఎం. పునాచా ఇక్కడ రైల్వేకార్మికుల సభలో ప్రసంగిస్తూ, రైల్వే ఉద్యోగులలో కొన్ని వర్గాలవారు ఎదుర్కొంటున్న ప్రత్యేక ఇబ్బందులను గురించి రైల్వేబోర్డు పరిశీలిస్తున్నదన్నారు.

ఈ ఇబ్బందులలో ఒకటి ప్రమోషన్‌లకు తగినన్ని అవకాశాలులేకపోవడమని, ప్రతిఉద్యోగికి ప్రమోషన్ రావడానికి కనీసం ఒక్క అవకాశాన్నయినా కల్పించడానికి ఉద్యోగాన్ని కొంటామని, తాను జేసే ఉద్యోగంలోనే అలాగేవుండి రిటైరై అయ్యేటట్టు ఏ ఉద్యోగిని చేయ్యమని శ్రీ పునాచా అన్నారు.

విద్రోహ పథకం

రైల్వే ఆస్తులపై దాడులను సరిసిస్తూ మంత్రి హెచ్చరిక

గౌహతి, అక్టోబర్ 22— రైల్వే ఆస్తులపై జరుగు అనుగుణ్యాన్ని దాడుల దేశంలో అరాజకం ప్రవేశించడానికి ఒక పథకం ప్రకారం కొనసాగుతున్నవని రైల్వే శాఖ మంత్రి శ్రీ సి. ఎం. పునాచా నేడు హెచ్చరించారు.

భారత రైల్వే పరిపాలన 11 వార్షిక మహాసభకు అయన ప్రారంభోత్సవం చేస్తూ దేశంలో రవాణా సదుపాయాలను దెబ్బతీయడం ముఖ్య లక్ష్యంగా వున్నదని ఆయన అన్నారు.

లోహియా సీటుకు ఉప ఎన్నిక; పోటీకి జనసంఘం నిర్ణయం

బెంగళూరు, అక్టోబర్ 22— భారతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ మొన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, డాక్టర్ రామమనోహర్ లోహియా అస్వస్థతకు కారణంగా జరగనున్న ఉప ఎన్నికలో తమ పార్టీ పోటీ చేస్తుందని తెలియజేశారు.

క్రిందటి జనవరి ఎన్నికలలో పోటీలైన వోట్లను బట్టి కాంగ్రెసు అభ్యర్థి ద్వితీయ స్థానాన్ని పొందగా, తమ పార్టీ అభ్యర్థి తృతీయ స్థానం లభించిందని ఆయన తెలియజేశారు.

చలన చిత్రాల పాత్ర

విజయవాడలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి, విజయవాడ అక్టోబర్ 22—

ప్రపంచం మొత్తంపై చలన చిత్ర రంగం ప్రముఖ పాత్ర వహిస్తోందని నేడు ప్రజలలో వున్న మూఢ విశ్వాసాలను నిర్మూలించడానికి తగిన చిత్రాలు తీసి సమాజాభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా కలదని నేడు ఇక్కడ జరిగిన ఉమ్మడి కుటుంబం రజతోత్సవ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

వాకిత్రావ్ దుర్మాకరణ సమయంలో మరాయలసీమలో కరువుకాటకాలు ఏర్పడినప్పుడు శ్రీ ఎన్. టి. రామారావు రాష్ట్రంలో సంచారం చేసి విరివి వసూలు చేసి ప్రభుత్వానికి అందజేసినందుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు.

దేశమంతా ఉమ్మడి కుటుంబమేనని వక్తలు పరిష్కరించుకుంటూ ముందుకు పోగలిగినప్పుడు అభివృద్ధిని సాధించగలమని ఆయన అన్నారు.

ఈ రోజున చలనచిత్రపరిశ్రమ ప్రపంచం మొత్తంపై ప్రముఖ పాత్ర వహిస్తోందని అది విద్యాభివృద్ధికి ఉపయోగపడే సాధనంగా వుండాలని ఆయన కోరారు.

కళలను పూర్వం రాజాధిరాజులు పోషించేవారని. కానీనేడు ప్రభుత్వం వాటిని పునరుద్ధరించవలసి వస్తోందని. సినీవారు పన్ను ద్వారా వచ్చే ఆదాయంలో అయిదారు, ఆరుకోట్ల రూపాయలు వెచ్చించి వివిధ కళలను అభివృద్ధి చరడం జరగగలదని ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో చిత్ర పరిశ్రమను పోత్సహించడానికి తగిన చర్యలు గైకొన్నామని శ్రీ ఎన్. టి. రామారావు. శ్రీ ప్రసాద్ మున్నగువారు స్టూడియోలు కట్టించి చిత్ర పరిశ్రమ అభివృద్ధికి పాటుపడుతున్నారని ఆయన తెలియచేశారు.

ఏ రంగంలో పనిచేసినా ప్రావీణ్యతతో పాటు గౌరవం కూడా సంపాదించాలని. అప్పుడు సంపుగుర్రింపగలదని అన్నారు. వివిధ రంగాలలో ప్రావీణ్యత సంపాదించిన వారికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇవ్వగలదని. దక్షిణభారత దేశంలో ఆంధ్రప్రదేశ్ వివిధ కళలలో పురోగతి సాధిస్తోందని ఆయన అన్నారు.

ఉమ్మడి కుటుంబం రజతోత్సవ సభ నేటి సాయంత్రం దుర్గాకళా మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగింది.

శ్రీ ధారా సత్యనారాయణ స్వాగతం చెప్పగా విజయా సంస్థకు తరపున శ్రీ పూర్ణచంద్రరావు ముఖ్య అతిథులకు పూలమాలలు సమర్పించారు.

శ్రీ ఎన్. టి. రామారావు ముఖ్యమంత్రికి సన్మానపత్రం సమర్పించి. వారి సహాయనిధికి పదివేల రూపాయలు కొనియాడారు. తదుపరి సినీనటులను. సాంకేతిక నిపుణులను ఎరి చయం చేశారు.

నిర్మాత శ్రీ త్రివిక్రమరావు చిత్ర సంపాదకుడు శ్రీ చెంకూరి పూర్ణచంద్రరావు చిత్రంలో వాళ్ళన్ని సినీనటులకు. సాంకేతిక నిపుణులకు బ్రోచీలను అందచేశారు.

విజయా సిస్టర్స్ తరపున చిత్ర నిర్మాతకు, సినీనట బృందానికి సన్మాన పత్రం సమర్పించి. బ్రోచీలు అందచేశారు.

శ్రీ కొవ్వూరి రాఘవయ్య చౌదరి, డాక్టరు సి. నారాయణరెడ్డి, శ్రీ రేలంగి వెంకట్రామయ్య (శ్రీమతి సూర్యకాంతం, శ్రీ నాగభూషణం, శ్రీ సత్యనారాయణ, శ్రీమతి పాన్రిత్ జోసెన్, శ్రీ రాజబాబు ప్రభృతులు ప్రసంగించారు.

మద్రాసు ప్రభుత్వం సమాజాభ్యుదయ శాఖ పునర్నిర్మాణంపై ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారు సమర్పించిన నివేదికలో అయిదువేలమంది ఉద్యోగులను తగ్గించాలని సిఫారసుచేసినట్టు తెలుస్తున్నది.

రైళ్ళను అటకాయించి నగల దోపిడీలు

స్టూవర్టుపురంవద్ద బందిపోటు దొంగల ఘాతుక చర్యలు

హైదరాబాద్ అక్టోబర్ 22—

హావ్రా-మద్రాసు ఎక్స్‌ప్రెస్‌ను, కాకినాడ-రేణిగుంట ప్రయాణీకుల రైలును నిన్న రాత్రి బందిపోటు దొంగలు స్టూవర్టుపురంవద్ద ఆపుచేసి స్త్రీల వద్దనుంచి నగలను దోచుకున్నారు.

బందిపోటు దొంగలు స్త్రీలకు కత్తులు, కటార్లు చూపెట్టి నగలను దోచుకున్నట్టు తెలుస్తున్నది.

దోపిడీలు జరిగినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ధృవపరిచారు. కాని, నేటిరాత్రి వరకు మిగతా వివరాలందలేదు.

దుండగులు సిగ్నల్‌తీగలను లాగివిగ్నల్స్ పనిచేయకుండాచేసి రైళ్ళను ఆపుచేసినట్టు తెలుస్తున్నది.

రైళ్ళు ఆగగానే బందిపోటు దొంగలు స్త్రీల పెట్టెలకి దౌడాడి కత్తులు చూపెట్టి స్త్రీలను బెదిరించి భయపెట్టి నగలను తీసుకున్నారట.

బందిపోటు దొంగలు డ్రయివర్‌ను, గార్డును కూడా బెదిరించి తాము అనుమతి యిచ్చేంతవరకు రైళ్ళను పోనివ్వకూడదని అలాచేస్తే ప్రాణాలను ఎదుర్కొనవలసి వస్తుందని భయపెట్టారట.

మద్రాసు-హౌరా ఎక్స్‌ప్రెస్‌ను బందిపోటు దొంగలు రాత్రి తొమ్మిది గంటలకు సిగ్నల్ వైర్లను లాగి ఆపివేశారు. రైలును వదలివిస్తారని, వారు డ్రైవరు, గార్డును కత్తితో భయపెట్టారు. తదుపరి వారు ఒక స్త్రీ కంపార్టుమెంట్‌లో చొరబడి కత్తులతో బెదిరించి స్త్రీలనుంచి నగలు దోచుకున్నారు.

రైలును ఆపిన 13 నిమిషాలు తదుపరి మాత్రమే రైలును వదలడానికి దొంగలు అనుమతించారు.

స్టూవర్టుపురంనకు మూడు గంటల తరువాత వచ్చిన ప్యాసింజరు రైలును కూడా ఇదేవిధంగా ఆపి స్త్రీల నుంచి నగలు దోచుకోవడం జరిగింది.

మొదట రైలు దోపిడీ సంఘటన గురించి స్టూవర్టుపురం పోలీస్ స్టేషన్‌కు. స్టేషన్ అధికారులు విచారణ చేశారు.

దోపిడీ జరిగిన ప్రాంతానికి 50 గజాల దూరంలో పోలీస్ స్టేషన్ వున్నది.

ఈ నెల 17 వ తేదీన కొందరు బందిపోటు దొంగలు స్టేషన్ సిబ్బంది క్వార్టర్స్‌లోనికి ప్రవేశించి, లోపల వున్న వారిపై దాడి చేశారని, కొంత ఆస్తిని దోచుకొని పోయారని తెలుస్తున్నది రైల్వేపోలీసులు. సి. ఐ. డి లు స్టూవర్టుపురం వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు.

బందిపోటు దొంగలు ఏడుగురు మాత్రమేనని తెలుస్తున్నది.

"శాంతి సంపదల పరిరక్షణకు ఏకైక ఆశాజ్యోతి"

సమితిని పటిష్ఠం చేయాలని రాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ అక్టోబర్ 23— యావత్ మానవ లోకపై శాంతి సౌభాగ్యాలకు ఆగారమైన ఒకే ఒక సంస్థ ఐక్య రాజ్యసమితి అని. దానిని పటిష్ఠం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ నేడిక్కడ అన్నారు.

ఐక్యరాజ్యసమితి 22వ వార్షికోత్సవ సందర్భంలో నేటి రాత్రి దేశ్‌పతి మద్దేలించి ఆలిండియా రేడియోలో ప్రసంగిస్తూ, శాంతికి ఎన్నో ప్రమాదాలు ఏర్పడినప్పటికీ అణ్వస్త్ర నిరాకరణను ప్రపంచాన్ని రక్షించింది ఐక్యరాజ్యసమితి ఒక్కటేనని ఆయన అన్నారు.

జాతి విభేదాలను, వలసరాజ్య తత్వాన్ని రూపుమాపడానికి ప్రపంచ సంస్థ అనవరత కృషి సల్పుతున్నప్పటికీ ఇంకా అత్యధికాలో వలసరాజ్యాలు, జాతివివక్షత ఉన్నదని ఆయన అన్నారు. ఐక్యరాజ్యసమితి కార్యకలాపాలను అది ఇంకా విస్తరించుతూనే వున్నదని ఆయన అన్నారు.

ప్రపంచంలోని జనాభా నియంత్రణలోను, పర్యావరణ రోగాలు—వలసన్న దేశాల పర్యావరణ వ్యత్యాసాన్ని తగ్గించడంలోను, నిరస్త్రీకరణలోను, సహజవనరులతో భూమిలోతులోను సమితి చెందిన వివిధ సంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు.

మానవ విమోచనానికి ఐక్యరాజ్య సమితి నిర్విరామ కృషి ఎక్కువభాగం సఫలమైందని ఆయన అన్నారు. సమితి నిబంధనావళి వాస్తవంగా మానవ నిబంధనావళి అని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ అభివర్ణించారు.

గవర్నర్ ఎందుకు? అరుగురు బెంగాల్ మంత్రుల గైర్‌హాజర్

కలకత్తా, అక్టోబర్ 22— గవర్నరు శ్రీ ధర్మవీర్ ఏర్పాటుచేసిన విందుకు ఆరుగురు బెంగాల్ మంత్రులు విచ్చేసారు కాలేదు.

వారు శ్రీయుతులు సోనాల్ లాహిరి, పశ్చిమ బంగ ముఖ్యమంత్రి (మితవాద కమ్యూనిస్టు), హరేకృష్ణ కోనార్ (లెఫ్ట్ కమ్యూనిస్టు), హేమంత కుమార్ బసు (ఫార్వర్డ్ బ్లాక్), పశుపతి భూషణ్ దాస్ గుప్తా (లోక్ సేవక్ సంఘ్), అతోతి భూషణ్ ఛటర్జీ (వర్కర్స్ పార్టీ)

కర్నూలులో కళా సంస్థ స్థాపన

కర్నూలు, అక్టోబర్ 23— పట్టణంలో ప్రతి నెల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించవలసిన స్థానిక ప్రభుత్ అమ్యూర్ ఆసోసియేషన్‌వారు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సంస్థకు శ్రీ పాలాటి రామయ్య అధ్యక్షతన నూతన కార్యవర్గం ఏర్పడినది. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామానుజం నియమితులు సమర్పించారు.

పట్టణంలో ఓపెన్ ఎయిర్ థియేటరు లేక నాటకాలు ప్రదర్శించ వీలుకలిగే ప్రత్

ఈజిప్టుపై ప్రతీకారానికి ఇజ్రాయెల్ సన్నాహాలు

సినాయ్ ద్వీపకల్పంలో తాను ఆక్రమించిన ప్రాంతాన్ని స్వాధీనంచేసుకొనడానికి చర్యలు

ఇర్షలీమ్, అక్టోబర్ 23 —

ఈజిప్టు నౌకాదళం ఇజ్రాయెల్ యుద్ధ నౌక "ఇలాత్"ను ముంచివేసిన తదనంతరం ఇజ్రాయెల్ - బక్కి అరబ్ రిపబ్లిక్‌ల మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఇజ్రాయెల్ తన నౌకాదళానికి కల్గిన నష్టానికి ప్రతీకారం తీసుకొనడానికి ఆయత్తమవుతున్నదని, తాను ఆక్రమించిన సినాయ్ ద్వీపకల్పంలోని ప్రాంతాన్ని వదలకుండా వుండడానికి తగు కట్టుదిట్టాలు చేస్తున్నదని తెలుస్తున్నది.

అరబ్‌లు తమతో శాంతి చేసుకోదలవడంలేదని తమపై ఒత్తిడిని తెచ్చి జూన్ యుద్ధానికి పూర్వంకల స్థావరాలకు తమను తిరిగి రానివ్వకుండా చేయలేరని ఇజ్రాయెల్ ప్రధాని లెవియెష్కోల్ నిన్న హెచ్చరించారు.

ఇజ్రాయెల్ దిన పత్రిక "మారిజ్" తమ యుద్ధ నౌక ముంచివేయడానికి గల కారణాలపై వ్యాఖ్యానిస్తూ అరబ్ రాజ్యాలు శాంతి చేసుకోవడానికి సిద్ధంగా లేవని అభిప్రాయపడింది. ఇది తీవ్రమైన సంఘటనగా వర్ణించింది.

"హెరూసలెమ్" పోస్టు ఇది యుద్ధ చర్య అని వ్యాఖ్యానించింది.

ఇజ్రాయెల్ ప్రధాని హెచ్చరిక

జెరూసలెమ్ అక్టోబర్ 23 — ఇజ్రాయెల్ ఓడలకు లొంగిపోవాలని జరిగిన యుద్ధానికి పూర్వంగల స్థానాలకు అరబ్‌లు వెళ్ళకోవలసి ఇజ్రాయెల్ ప్రధాని లెవియెష్కోల్ గతరాత్రి హెచ్చరించారు.

ఇజ్రాయెల్ 20 వ వార్షికోత్సవ సందర్భంగా ఇచ్చిన రేడియో ప్రసంగంలో ఇజ్రాయెల్ శత్రువుకు సహకారం చెంగాన్ని కల్గించ లేకపోయింది. ఇజ్రాయెల్ ప్రధాని ఈ విధంగా హెచ్చరించారు.

పైప్‌లైన్ నిర్మాణం

ఎర్రసముద్రంలోని ఇలాత్ నుంచి మధ్యధరా సముద్రంలో ఐ అష్దాద్ వరకు పైప్ లైన్ నిర్మించడానికి ఇజ్రాయెల్ ప్రయత్నం తగు చర్యలు తీసుకుంటుంది. ఈ పైప్‌లైన్ నిర్మించడానికి సుమారు రెండు కోట్ల డాలరు ఖర్చు అవుతాయి. ఈ ప్రాంతంలో పెట్రోలు ఉత్పత్తి తగ్గకూడాయని కొంతమంది పేరుకు ఇజ్రాయెల్ పెంచుతున్నది.

జోర్డాన్ నదిపై బ్రిడ్జి

జోర్డాన్ ప్రభుత్వం అమెరికాతో నే జోర్డాన్ నదిపై ధ్వంసంచేయబడిన అలెన్‌బీ బ్రిడ్జి స్థానంలో మరొక బ్రిడ్జి ఇజ్రాయెల్ సైనికులు గతవారం నిర్మించారు.

మరొక ఇజ్రాయెల్ నౌక ముంపు

కయిరో అక్టోబర్ 23 — మిన్న ముంచబడిన ఇజ్రాయెల్ యుద్ధ నౌక కాక మరొక ఇజ్రాయెల్ నౌకను ఈజిప్టు. నౌకాదళం ముంచివేసిన ఉత్తర సైనికవర్గాల ప్రకటించాయి కాని ఈ వార్తను ఇజ్రాయెల్ ధృవీకరించలేదు.

తొలి ఇజ్రాయెల్ యుద్ధనౌక ముంచివేత తరువాత 15 మంది ఇజ్రాయెల్ నౌకాదళ సిబ్బంది చనిపోయారని 38 మంది కాడ తెలియడం లేదని తెలుస్తున్నది.

సోవియెట్ రాయబారి సంప్రతింపు

కయిరోలో వి సోవియెట్ రాయబారి వ్లాడిమిర్ టోర్కిన్ ప్రెసిడెంట్ నాసర్‌తో గత రాత్రి సంప్రతించారు. సినాయ్ నుంచి ఇజ్రాయెల్ వైదొలగితే మాత్రమే కాలు కలుపు తెలపడానికి ఈజిప్టు అంగీకరించడ సిద్ధంగా ఉన్నదని తెలుస్తున్నది.

సూయెజ్ తూర్పు ఒడ్డున ఇజ్రాయెల్ సైనికులు ఉన్నంతవరకు సూయెజ్ కాలువ తెరవబడదని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ దినపత్రిక ప్రావదా ప్రకటించింది.

పొదుపుచేసే సొమ్ముకు చెల్లించే వడ్డీరేటు

పెంచాలని పెక్కు రాష్ట్రాల ప్రతిపాదన

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 — పొదుపు పథకాలకింద అనుమతించిన వడ్డీ రేట్లను పెంచవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వాలకు యేర్పడ్డన్నది.

నవంబర్ 13 వ తేదీ జరగనున్న జాతీయ పొదుపు కార్యక్రమం కేంద్ర ఏకాభిప్రాయంతో ఈ ప్రతిపాదన ఎరిగి కీలకం వస్తుంది.

ఇటీవలి సంవత్సరాలలో వడ్డీ రేట్లు పెరిగినా పొదుపు పథకాలకు వడ్డీ రేట్లు చెల్లించడం ఎక్కువ. పొదుపు పథకాలకు కల్గించవలసిన ప్రాధాన్యం కొనసాగించాలని ఈ రాష్ట్రాల ముఖ్య వాదన.

జాతీయ పొదుపు పథకాలకు గత చెల్లించిన వడ్డీరేటు దాదాపు 6 శాతం కాగా, పోస్టాఫీసు డిపాజిట్ వడ్డీరేటు 6.5 నుంచి 7 శాతంవరకు వున్నది.

మహబూబ్‌నగరం మునిసిపల్ వైస్-చైర్మన్ ఎన్నిక

మహబూబ్‌నగర్, అక్టోబర్ 23 — మునిసిపల్ వైస్-చైర్మన్‌గా యువకుడైన అబ్దుల్ జబ్బార్ 14 ఓట్లతో గెలుపొందారు. ప్రత్యర్థి శ్రీ వి. నరసింహారావుకు ఎనిమిది ఓట్లు లభించాయి.

శాంతి సంప్రతింపులకు హోచిమిన్‌కు ఆహ్వానం

దక్షిణ వియత్నాం అధ్యక్షుని ప్రకటన

వాషింగ్టన్ అక్టోబర్ 23 —

శాంతి సంప్రతింపులకై రానున్న కొద్దివారాలలో ఉత్తర వియత్నాం అధ్యక్షులు హోచిమిన్‌ను ఆహ్వానించనున్నట్లు దక్షిణవియత్నాం అధ్యక్షులు ఎన్ గుయెన్‌వాన్ థియు తెలిపారు.

ఉత్తర వియత్నంపై అమెరికా విమాన దాడులను ఆపడం సంప్రతింపులకు తగిన వాతావరణాన్ని కల్గించగలదని ఉత్తర వియత్నాం తగు విధంగా ప్రవర్తించవలసి వస్తే తన బాంబు విమాన దాడులను ఆపడానికి అమెరికాను కొరబోమని యెన్ గుయెన్ వాన్ థియు తెలిపారు.

యు ఎస్ న్యూస్ అండ్ వర్ల్డ్ రిపోర్ట్ అనే ఎత్తికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తాను రెండు మూడు వారాలలో హోచిమిన్‌కు ఈ సమయమే లేఖ వ్రాస్తానని ఆయన తెలిపారు. యుద్ధంలో శాంతి పునరుద్ధరణకు తోడ్పడే ఇరు దేశాల సహాయ సహకారాన్ని కూడా తీసుకోగలమని థియు అన్నారు.

దక్షిణ వియత్నాం ప్రజా ప్రతినిధుల ఎన్నికకు ఎన్నికలు

సైగాన్, అక్టోబర్ 23 — 137 సీటులు గల దక్షిణ వియత్నాం ప్రజా ప్రతినిధుల సభకు జరిగిన ఓటింగ్‌లో విన్న దక్షిణ వియత్నాం ప్రజలు పాల్గొన్నారు.

క్రింద నెల జరిగిన అధ్యక్ష ఎన్నికల తన్నా ఈ తదిన ఎన్నికలకు అంతగా ఆసక్తి కల్గించడానికి వియత్నామీయులు అదనంగా రొన్నవర్యులను జరిపారు.

నిన్న వియత్నాంలో దౌర్జన్య చర్యలవల్ల పలువురు మరణించారు. రెండు వందల సంఘటనలు దేశమంతటా జరిగాయి ఒక ప్రభుత్వ పౌరుడు బయటకు వియత్నాంలో గెరిల్లాలు సైగాన్ ఉత్తరప్రాంతంలో చంపి వేశారు.

వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు

వాషింగ్టన్, అక్టోబర్ 23 — నిన్న శుక్రవారం వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. నెయ్యమంది నిన్నటి ప్రదర్శనలో పాల్గొన్నారు. మొన్న రాత్రి మంచి తిష్ఠవేసుకొని ఉన్న 150 మంది ప్రదర్శకులను పైనిక పోలీసులు ఒకరొకర్ని ఎత్తి అవల పడవేశారు. ఆ ప్రదర్శకుల నందర్ని అరెస్టు చేయడం జరిగింది.

వియత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనలకు వ్యతిరేకంగా వియత్నాంలో వి అమెరికా పైనికులను బలవంతపడుతూ న్యూయార్క్‌లో వందలకొలది కార యుద్ధ మానుడు వదవడం తమ కార్లపై ఉత్తను వెలిగిస్తూ ప్రదర్శనలు జరిపారు.

లండన్‌లో ప్రదర్శనలు

లండన్ అక్టోబర్ 23 — లండన్‌లో నిన్న జరిగిన వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలో వేలమంది పాల్గొన్నారు. ప్రదర్శకులు ఇక్కడి అమెరికా దౌత్య కార్యాలయంలోకి చొచ్చుకొనివెళ్ళ ప్రయత్నించారు తమను అడ్డగించిన పోలీసులతో ఘర్షణ పడినారు. అమెరికా దౌత్య కార్యాలయంలోకి క్షేపణ, రాళ్ళను విసిరివేశారు.

పోలీసులకు, ప్రదర్శకులకు జరిగిన ఘర్షణలో పలువురు గాయపడినారు. పోలీసులు ఎంతగా వారించినా కొందరు ప్రదర్శకులు అమెరికా దౌత్య కార్యాలయం ప్రధాన ద్వారంవద్దకు చేరగలిగారు.

లండన్‌లో ఆస్ట్రేలియా రాయబార కార్యాలయం ముందు కూడా ప్రదర్శనలు జరిగాయి. అమెరికా, ఆస్ట్రేలియా రాయబార కార్యాలయాలలోకి ప్రదర్శకులు బాణసంచాలను వదిలారు.

శ్రీనగర్‌లో అమెరికా స్థావరం

పాకిస్తాన్ ప్రచారానికి పీకింగ్ వత్తాసు

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 — ఇండియా అనుమతితో శ్రీనగర్‌లో ఒక సైనిక స్థావరాన్ని నెలకొల్పడానికి అమెరికా యత్నిస్తున్నదన్న పాకిస్తాన్ బూటకపు ప్రచారాన్ని పీకింగ్ రేడియో మళ్ళీ ప్రచారం చేసింది.

ఇదంతా భారతదేశంలో గూఢచారి వ్యవస్థ కొనసాగించడానికి ఈ స్థావరాలను నెలకొల్పాలని అమెరికా సంకల్పించినట్లు పాకిస్తాన్ ప్రభుత్వం అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రకటించిన దాన్ని పీకింగ్ రేడియో ప్రసారం చేసింది.

భారత సైన్యానికి ఇచ్చే ఎలక్ట్రానిక్ పరికరాలకు బదులుగా శ్రీనగర్‌లో అమెరికా స్థావరాన్ని వాదులకు భారత ప్రభుత్వ పొరుగువారు కల్పించగలదని ఆ రేడియో పేర్కొన్నది.

భారతీయ క్రాంతిదళ్ నిబంధనావళి

ముసాయిదాకు తుదిరూపు

లక్నో అక్టోబర్ 23 — అఖిల భారత పార్టీగా రూపొందనున్న భారతీయ క్రాంతి దళ్ పార్టీకి కడపటివార్త ముసాయిదాకు తుదిరూపు జరిగిన భారతీయ క్రాంతిదళ్ జనకాంగ్రెస్, బంగా కాంగ్రెస్ జనతా పార్టీలకు చెందిన ప్రతినిధుల బెంగాలీ బీహార్ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశంలో తుది రూపు ఇచ్చారు.

మహారాష్ట్ర నెం బర్ భారతీయ క్రాంతి దళ్ ప్రధాన కార్యదర్శి, పార్టీ మెంబర్ సత్యులు శ్రీ డి. కె. ఖుంటెమోన ఈ విషయాన్ని పత్రికలవారికి తెలియజేశారు.

భారతీయ క్రాంతి దళ్ పార్టీ నిబంధనల ముసాయిదాను ఆమోదించడం జరగలేదని అయన చెప్పారు. సవరణలు కొమ్మిపన తేదీన ఇండోర్‌లో ప్రారంభం కానున్న సర్వసభ్య సమావేశంలో భారతీయ క్రాంతి దళ్ నిబంధనల ముసాయిదాను ఆమోదించడం జరగగలదని చెప్పారు.

పార్టీ పేరు, పతాకం ఇండోర్ సమావేశంలో ఎన్నిక చేయడం జరగగలదని అయన చెప్పారు.

ఎ. ఐ. సి. సి. తీర్మానాలు అమలు జరపకపోతే...

కాంగ్రెసు ప్రతిష్ఠ ఇంకా దిగజారి గలదని కామరాజ్‌కు విద్యాలంకార్ లేఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 — ఎ ఐ సి సి గతంలో జరిగిన తీర్మానాల మంచి తిరోగమించే పక్షంలో ఇప్పటికి దానికి మిగిలి ఉన్న కొద్దో గొప్పో అధికారంగాని, ప్రతిష్ఠగాని అది కోల్పోగలదని పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ అమరనాథ్ విద్యాలంకార్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు వ్రాసిన లేఖలో తెలియజేశారు.

పార్టీ విధానాలను సత్వరంగా అమలు జరపాలని కార్యకర్తలకు ఎ. ఐ. సి. సి. గట్టి ఆదేశం ఇవ్వవలసిన సమయం ఆసన్నమైనదని ప్రజలతో సంబంధమున్న ప్రతి కాంగ్రెసువాది అభిప్రాయపడుతున్నట్లు శ్రీ విద్యాలంకార్ అ పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుత సంక్షోభాన్నుంచి దేశాన్ని పరిరక్షించగల శక్తి కాంగ్రెసుకు వున్నదని ప్రజలను ఒప్పించడం ఇప్పటికే తప్పనై పోయిందని అయన అన్నారు. పార్టీ తీర్మానాలలో చాలా భాగం పార్టీ రికార్డులలో నే వుండిపోయాయని పార్టీ కార్యవర్గం నిర్వాహకులుగాని ప్రభుత్వ పదవులను అధిష్ఠించిన వారిలో చాలామందికి తత్తీర్మానాలు ఉన్నట్లు కూడా తెలియదని అయన అన్నారు.

ఎ ఐ సి, సి. తీర్మానించిన దశ మాత్ర కార్యక్రమం ఉండవలసినంత విస్తృతంగా లేదని అంటూ కాంగ్రెసు పార్టీ అగ్రగామిగా ఉండాలంటే దేశాన్ని స్వచ్ఛంగా ముందుకు నడిపించగల నాయకత్వాన్ని అది ప్రదర్శించాలని శ్రీ విద్యాలంకార్ తన వ్రాతలో స్పష్టం చేశారు.

సామాన్య ప్రజల రోజువారీ జీవితంలో ఎదుర్కొనే క్లిష్ట సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం అది కలగజేయాలని అయన అన్నారు.

శ్రీ ఎం. సీతారామారావు

హిందూస్థాన్ ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ డైరెక్టర్‌గా నియామకం

పనాజీ, అక్టోబర్ 23 — పుయ్యూడులోని వంతదార ఫార్మాకెమికల్ ప్లాంట్ మేనేజర్ శ్రీ ఎం. సీతారామారావును న్యూఢిల్లీలోని హిందూస్థాన్ ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ డైరెక్టర్‌గా భారత ప్రభుత్వం నియమించింది. అయన కె. సి. పి. కంపెనీ డైరెక్టర్‌గా కూడా వున్నారు.

జనసంఘం అధ్యక్ష పదవి

జయపూర్, అక్టోబర్ 23 — అఖిల భారత జనసంఘం అధ్యక్ష పదవికి వచ్చే సంవత్సరం జరగనున్న ఎన్నికలలో డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి పేరును ప్రతిపాదిస్తూ రాజస్థాన్ జనసంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.

పారిశ్రామికాభివృద్ధి సంస్థలకు ఒకే నియమావళి

మరి పెక్కు సమస్యలపై హైదరాబాద్‌లో మేనేజింగ్ డైరెక్టర్ల చర్చలు

("ఆంధ్రజ్యోతి" వార్తావిభాగం) హైదరాబాద్, అక్టోబర్ 23 —

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్లకు సంబంధించిన సమస్యలను చర్చించి, ఈ సంస్థలకు మార్గదర్శక నిబంధనావళిని రూపొందించే విముత్తం తొమ్మిది రాష్ట్రాలకు చెందిన పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ల మేనేజింగ్ డైరెక్టర్లు నేడిక్కడ సమావేశమయ్యారు.

రిజర్వ్‌బ్యాంకు ఉపప్రధాన అధికారి శ్రీ జె ఇ వాడ్, ఇండియన్ ఇన్వెస్ట్‌మెంట్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్రీ ఆర్. వి. రామసీషు కూడా సమావేశానికి హాజరయ్యారు.

ఈ విధంగా జరిగే సమావేశాలలో ఇదే ప్రథమం.

ఇంతవరకు దేశంలో 12 రాష్ట్రాలు పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్లను నెలకొల్పడం జరిగింది.

రాష్ట్రాలలో పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం ఈ కార్పొరేషన్లు నెలకొల్పబడినవి.

అయితే వాటి వ్యవస్థ ఒకేవిధంగా లేదు. ప్రాథమిక లక్ష్యాలు ఒకేరీతిగా వున్నప్పటికి అటు ఒకరాష్ట్రానికి మరొక రాష్ట్రానికి భేదంగా వున్నవి.

రాష్ట్రాలలో నెలకొల్పబడుతున్న కొత్త పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని మాత్రమే కాక కార్పొరేషను సమకూరుస్తుండగా మరికొన్ని కార్పొరేషను కొత్త పరిశ్రమల అభివృద్ధి, పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధి మున్నగు కార్యక్రమాలను నిర్వహిస్తున్నవి.

కొత్త పరిశ్రమల అభివృద్ధి విషయంలో కూడా కొంత వ్యత్యాసమున్నది. కొన్ని పబ్లిక్ రంగాలలో అభివృద్ధి చెందుతుండగా మరికొన్ని స్థానిక వాణిజ్యక వర్తకులతో ఎయిడెడ్ రంగంలో అభివృద్ధి చేయబడుతున్నవి.

అయితే తమవారి ఈ పద్ధతిపై పెక్కు సమస్యలు వర్చినవి. కార్పొరేషన్లు తమ పేరుపై పారిశ్రామిక లైసెన్సులను లభ్యం చేసుకొని, ఎయిడెడ్ రంగానికి బదిలీ చేస్తున్నట్లు సమాచారం వచ్చాయి.

భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు నుంచి తగిన ఆర్థిక సహాయం లభ్యం చేసుకొనడానికి అర్హతలు సంబంధించిన సమస్యపై కార్పొరేషన్ల మేనేజింగ్ డైరెక్టర్లు ముఖ్యంగా చర్చించి నున్నారు. ప్రస్తుతం బాంబుకు మంజూరు చేయబడిన ఋణాల వ్యవహారాలను రాష్ట్ర ఆర్థిక సహాయక సంస్థ చేస్తున్నందున ప్రస్తుతం వీటికి అర్హత లేదు.

కార్పొరేషన్లకే సమీపేత చేయబడిన డైరెక్టర్లకు పారదర్శక తీర్మానం ద్వారా తొలగించడానికి వీలులేకుండా చేయడానికి కంపెనీల చట్టంలోని 284 సెక్షన్‌ను తగు విధంగా సవరించాలన్న సూచనను కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు.

ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

బొంబాయిలో వాహ్యాళికి వెళ్ళగా ఐదుగురి మరణం

బొంబాయి, అక్టోబర్ 23 — బొంబాయి నగరం దక్షిణ ప్రాంతంలో మొన్నరాత్రి ఒక బాంబు పేలుడు సంభవించింది. ఆయిదుగురు పిల్లలు పిల్లలతో సహా అయిదుగురు దుర్మరణం చెందారు మరి అర్గురు గాయపడ్డారు.

గాయపడినవారిలో ఇద్దరిని ప్రమాద స్థితిలో వుండగా ఆసుపత్రిలో చేర్చారు.

రెండు కుటుంబాలకు చెందిన పదకొండు మంది సభ్యులు మొన్నసాయంత్రం వాహ్యాళికై వెళ్ళి బాంబుపేలుడు కూర్చొని వుండగా ఈ దుర్ఘటన సంభవించింది. ఆయిదుగురు పిల్లలు పిల్లలతో సహా అయిదుగురు దుర్మరణం చెందారు మరి అర్గురు గాయపడ్డారు.

గాయపడినవారిలో ఇద్దరిని ప్రమాద స్థితిలో వుండగా ఆసుపత్రిలో చేర్చారు.

రెండు కుటుంబాలకు చెందిన పదకొండు మంది సభ్యులు మొన్నసాయంత్రం వాహ్యాళికై వెళ్ళి బాంబుపేలుడు కూర్చొని వుండగా ఈ దుర్ఘటన సంభవించింది. ఆయిదుగురు పిల్లలు పిల్లలతో సహా అయిదుగురు దుర్మరణం చెందారు మరి అర్గురు గాయపడ్డారు.

ఆ సమయంలో దగ్గరలోవున్న కొందరు యువకులు హుటాహుటిని బాంబు పట్టుకువచ్చి, మిగిలిన అర్గురి ప్రాణాలను కాపాడారు.

బీహారు అసెంబ్లీలో ప్రంట్ బలం తగ్గుదల

మరి నలుగురు సభ్యులు కోషిత్‌దళ్‌లో చేరారట

పాట్నా, అక్టోబర్ 23 — బీహారు అసెంబ్లీకి చెందిన మరి నలుగురు సభ్యులు యునైటెడ్ ప్రంట్ నుంచి వైదొలగి, కాంగ్రెసు - కోషిత్‌దళ్ మిశ్రమవర్గం నాయకుడు శ్రీ బి. పి. మండలికు బలపరుస్తున్నట్లు ప్రకటించారు.

శ్రీయుతులు కోశలేంద్ర ప్రసాద్ సాహి (సి. ఎస్. పి.) రిత్వాకర్ వాయుక్ (ఎస్. ఎస్. పి.) బగున్ సముదాయ్ (ఝార్ఖండ్), ఎం. మాంజీ (జనసంఘం)లు నిన్న ఈ విషయమై రాష్ట్ర గవర్నరుకు తమ నిర్ణయాన్ని తెలియజేశారు.

రాష్ట్ర రెజిస్ట్రేషన్ శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా మంత్రివర్గం మెజారిటీని కోల్పోయినందున, ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేయాలని వారు కోరారు.

దీనితో బీహారు రాష్ట్ర అసెంబ్లీలో కోషిత్‌దళ్ సభ్యుల సంఖ్య 30 కి పెరిగినది.

కెరళలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన

జపాన్ పారిశ్రామిక సంస్థలతో అంగీకారం

తిరువనంతపురం, అక్టోబరు 23 — జపాన్‌లోని అయిదు ప్రసిద్ధ పారిశ్రామిక సంస్థలతో కుదిరిన ఒప్పందంపై మంత్రివర్గం ధృవీకరణకు లోబడి తాను సంతకం చేసినట్లు కేరళ ఎగుమతుల మంత్రి శ్రీ టి. వి. థామస్ నిన్నఇక్కడి చెప్పారు.

జపాను సంస్థలో మిట్సుబిషి కంపెనీ కూడా కలదని ఆయన అన్నారు.

ఈ ఒప్పందం ప్రకారం కాలికట్ ప్రాంతంలో ఎత్తేంగా లభి తగల ముడి ఇనుమును పట్టిపరిశోధనం చేయడానికి వీలు కలుగుతుందని. మున్ముందు అక్కడ ఉక్కు ఫ్యాక్టరీని కూడా స్థాపించడానికి అవకాశం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

జపానులో 20 రోజుల పర్యటన ముగిందు కొని నిన్న ఉదయం ఇక్కడికి వచ్చిన మంత్రి శ్రీ థామస్ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు.

భిలాయ్ ఉక్కు

రష్యాచే హెచ్చుగా కొనుగోలుకు అవకాశం

మాస్కో, అక్టోబర్ 23 — భిలాయ్ ఉక్కుకు సోవియెట్ యూనియన్ అధికంగా కొనుగోలు చేయడానికి గల అవకాశాలగురించి ఉభయ దేశాల మధ్య సంప్రతింపులు కొనసాగుతున్నట్లు మొన్న ఇక్కడి అధికార వర్గాలు వెల్లడించాయి.

ఇంతవరకు నిర్ణీతమైన ఒప్పందం ఇదివరకే సోవియెట్‌కి.

ఇండియా నుంచి ప్రస్తుతం ఏటా లక్ష టన్నుల ఉక్కును కొనుగోలు చేస్తున్న సోవియెట్ యూనియన్ తన అవసరాలు పెంచి, భిలాయ్ ఫ్యాక్టరీ విస్తరణ వ్యయాన్ని తీర్చడంలో ఇండియాకు మరింతగా తోడ్పడగలదని వారు చెబుతున్నారు.

ఈ ఫ్యాక్టరీలో రైలు మార్గాలకు తగు యోగించే ఉక్కు అధికంగా ఉత్పత్తి అవుతున్నదని వారు అన్నారు.

కెనడా కొత్త హైకమిషనర్

రాష్ట్రపతికి అధికార నియామక పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ అక్టోబర్ 23 — లండన్‌లో కెనడా కొత్త హైకమిషనరుగా నియమింపబడిన జేమ్స్ జార్జ్ మోన్క్‌టన్ రాష్ట్రపతి భవనంలో భారత అధ్యక్షునికి తమ అధికార నియామక పత్రాలను అందజేశారు.

జార్జ్ తమ సందర్భ గా ప్రసంగిస్తూ భారత ప్రజల జీవన పరిస్థితులను అభివృద్ధి చేయడానికి జరుగుతున్న కృషిలో తమ దేశం పాలు పంచుకొనడానికి గర్విస్తున్నదని అన్నారు. డాక్టర్ జాకిర్ హుసేన్ కెనడా పర్యటనను ప్రస్తావిస్తూ, అభివృద్ధి చెందుతున్న ఇరుదేశాల సంబంధాలలో అది కొత్త అధ్యాయాన్ని సృష్టించగలదని అయన అన్నారు.

కొత్త హైకమిషనర్‌కు అభ్యర్థిస్తూ రాష్ట్రపతి భారత అభివృద్ధి పథకాలకు కెనడా ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని ప్రస్తావించారు. అంతర్జాతీయ రంగంలో క్లిష్ట సమస్యల పరిష్కారానికి సమితిలోను, కామన్‌వెల్త్‌లోను ఇండియా, కెనడాలు కృషి చేస్తున్నాయని అయన అన్నారు.

ఎ. కె. గోపాలన్‌కు అస్వస్థత

కొట్టాయం, అక్టోబర్ 23 — పార్లమెంటులో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్‌కు రక్తపుపోటు జ్వరం వచ్చినందున ఇక్కడి మెడికల్ కాలేజి ఆసుపత్రిలో చేర్చారు.

గత మూడురోజులుగా శ్రీ గోపాలన్ ఉమ్మనీరోలా, విరేచనాలు, దెబ్బకోళంలో సర్వటిస్తున్నారు.

ఎ. పి. టి. యు. సి. నుంచి ముగ్గురి బహిష్కరణ

హైదరాబాద్, అక్టోబర్ 23 — బొగాకు కార్మికులకు పోటీ యూనియన్లను ఏర్పాటు చేసినందుకుగాను మార్క్సిస్టులు శ్రీ బాలాజీ దానను, శ్రీ ఎ. ఆంజనేయులును, శ్రీ ఎస్. ఆంజనేయులను ఎ. పి. టి. యు. సి. నుంచి బహిష్కరించారని ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణ రెడ్డి ప్రకటించాడు.

"విద్యార్థులు చదువుపైనే శ్రద్ధవహించాలి"

రాజకీయాలతో ప్రమేయం తగదని ముఖ్యమంత్రి హితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, అక్టోబరు 23 — విద్యార్థులు రాజకీయాల తోలికి పోకుండా శ్రద్ధగా చదువుకూ పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విన్న ఇక్కడ హితవు చెప్పారు.

స్థానిక పి. ఆర్. ఆర్. కాలేజి మాజీ ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం పదవీ విరమణ సందర్భంగా శ్రీ బ్రహ్మానందరెడ్డి పై విధంగా అన్నారు.

విద్యారంగానికి, ఉపాధ్యాయులు, విద్యార్థుల అభ్యున్నతికి శ్రీ సుబ్రహ్మణ్యం ఎనలేని సేవలు చేశారని శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్రస్తుతించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం వినయంగలవారని, సద్గుణ సంపన్నుడని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రస్తుతించారు.

విద్యార్థులు, విద్యాసంస్థల సంఖ్య పెరిగినందుకు హర్షం ప్రకటిస్తూ, క్రమశిక్షణా రాహిత్యం ప్రబలినందుకు ముఖ్యమంత్రి తమ విచారాన్ని ప్రకటించారు.

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం అరికట్టవలసిన తల్లిదండ్రులు పాక్షికంగా బాధ్యులని ఆయన అన్నారు.

ప్రభుత్వం సహాయంకోసం ఎదురు చూస్తూ కూర్చోక అవసరమైన చోటనుంచి పేరుకుంటవలసినంగా కాలేజీ యాజమాన్య వర్గంవారికి ముఖ్యమంత్రి సహాయపడ్డారు.

ఇంగ్లీషులో గొప్ప పండితుడైన శ్రీ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగారు ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సిలరుగా వుండడం మన అదృష్టమని ముఖ్యమంత్రి అన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం ఆరోగ్యం, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

ఈ సందర్భంలో ప్రసంగించిన మాజీ వీరమ్ డాక్టర్ కె. ఆర్. శ్రీనివాసఅయ్యంగార్ అభిప్రాయపడ్డారు.

జాతీయవాదిగా, కార్మికులుగా, విద్యావేత్తగా, పరిపాలనాదక్షుడుగా శ్రీ సుబ్రహ్మణ్యం చేసిన బహుముఖ సేవను శ్రీ శ్రీనివాస అయ్యంగార్ వ్రస్తుతించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం చేసిన సేవలను ప్రశంసిస్తూ, మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎం. కృష్ణారావు, శ్రీ వి. శ్రీనివాసరాయణమూర్తి, శ్రీ ఎం. రామకృష్ణారెడ్డి ప్రసంగాలు చేశారు.

శ్రీ సుబ్రహ్మణ్యం జవాబు చెబుతూ తమను ప్రశంసిస్తూ ప్రసంగాలు చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాలేజీని పంచాయితీ పన్నుపరిధి నుంచి ఇంత వరకు గల తగ్గింపు గురించి వివరించారు. ఈ కాలేజీకి 20 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసిన వ్యక్తియ ప్రశంసించారు. నిజాం, దూరదృష్టి, రాజకీయ చతురత గల శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా వుండడం మన అదృష్టం అని అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యంగారికి పదివేల నూట పదహారు రూపాయలుగల పట్టును బహూకరించారు.

వివిధ సంస్థలవారు, వ్యక్తులు శ్రీ సుబ్రహ్మణ్యంగారికి సన్మాన పత్రాలను, మాలను వస్త్రాలను అందజేశారు.

ఇదివరకు వరి శ్రీ వి. వి. గిరి ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. గోపాలరెడ్డి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి. ఎస్. కొఠారి, డాక్టర్ ఎస్. లక్ష్మణం, శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రభృతి ప్రముఖుల పత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ పంపించిన సందేశాలను వినిపించారు.

ఎలక్ట్రికల్ యూనియన్ రూపాయల వ్యయంతో నిర్మించిన కాలేజీ ఉత్తరపు పైపు భాగానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

వేద శ్లోకాల పఠనానంతరం ప్రిన్సిపాల్ ఎ. ఎస్. కృష్ణయ్య స్వాగత వచనాలు పలికారు.

కాలేజీ యాజమాన్య వర్గం అధ్యక్షుడు శ్రీ ఎ. తాపీధర్మారావు ప్రసంగిస్తూ, శ్రీ సుబ్రహ్మణ్యం చేసిన సే

నేటివరకు వానజల్లులకు నోచుకోని గుంటూరుజిల్లా

పొగాకునాట్లుపడనందుకు రైతుల ఆందోళన

ఎండదెబ్బకు ఇతర మెట్టపైరకు కొంత చెరుపుకూ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు అక్టోబరు 23—

గతనెల రోజులనుంచి గుంటూరు జిల్లాలో వర్షం లేకపోవడంతో మెట్టపైర్లు చాలాభాగం ఎండిపోతున్నాయి.

తూర్పు గోదావరి, విశాఖ జిల్లాలనీ ఏజన్సీ ప్రాంతాలు

రబ్బరు తోటల పెంపకానికి అనువుగా వున్నట్టు వెల్లడి

విశాఖపట్నం అక్టోబరు 23 — తూర్పు గోదావరి విశాఖపట్నం, జిల్లాలలో ఏజన్సీ ప్రాంతాలలో వాతావరణ పరిస్థితులు, భూమి స్వభావం రబ్బరు తోటల పెంపకానికి తగిన విధంగా వున్నట్టు ఆ ప్రాంతాలలో జరిపిన పరిశీలనలో వెల్లడైనది.

దెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎ. కె. రాజా పద్మనాభం, రబ్బరు బోర్డుకు చెందిన శ్రీ ఎం. మాత్యు పాల్గొన్న కన్సర్వేటరీ జనరల్ ముంతాజ్ అలీలు ఈ పరిశీలన జరిపారు.

స్కౌట్స్, గైడుల సమావేశం

తిరుపతిలో జయప్రదంగా జరిగినట్టు శ్రీ రామారావు వెల్లడి

కృష్ణాదిలం, అక్టోబరు 22, ఇ. 6 00 రాష్ట్ర హెడ్‌క్వార్టర్స్ మూడవ తేదీనుంచి 13 వ తేదీ వరకు తిరుపతిలో స్కౌట్ సమావేశాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని, తిరుపతి బ్రహ్మోత్సవం స్కౌట్ పరీక్షను దృష్టిలో పెట్టుకొని హోదాలైన తిరుపతి జిల్లా స్కౌట్స్, గైడ్స్ అంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీ జి. వి. రామారావు వ్రతికా వివేక లో మాట్లాడుతూ పేర్కొన్నారు.

బ్రహ్మోత్సవానికి వెళ్ళిన లక్షలాది యాత్రికులకు ఆంధ్రప్రదేశ్ నుంచి 103 కోవర్స్, 24 స్కౌట్లు, 40 గైడులు, మద్రాసు, కర్నూలు, మహారాష్ట్ర నుంచి 98 రోవర్స్ వెళ్ళి సేవచేశారని ఆయన వివరించారు.

స్టేటు డిప్యూటీ ఆర్గనైజింగు కమిషనరు శ్రీ ఎం. జి. సాంబయ్య ఈ సమావేశాన్ని నిర్వహించారు.

వచ్చే సంవత్సరం బ్రహ్మోత్సవాల సందర్భంలో హెడ్ క్వార్టర్స్ స్కౌట్లు, గైడులు, రోవర్లు సేవచేయాలనే అభిప్రాయాన్ని టిటిడి అధ్యక్షులు శ్రీ వి. ఎస్. అప్పారావు వ్యక్తిగతంగా శ్రీ రామారావు పేర్కొన్నారు.

స్కౌట్లు గైడుల సేవలపట్ల దేవాదాయ మంత్రి శ్రీ ఆర్. రామలింగారెడ్డి తన సంతృప్తిని వెల్లడించినట్లు ఆయన వివరించారు.

శ్రీ విద్యావతి శ్రీలంక కామన్వెల్త్ విభాగానికి మంత్రి శ్రీ ఎ. ఆర్. వైరాజ్ షీదే సేవలను ఆయన అభినందించారు.

భవిష్యత్తులో పేదవారికి రాష్ట్రాన్ని పెద్ద ఎత్తున సర్వేహరాలని అనుకుంటున్నట్టు ఆయన తెలిపారు.

గూడూరు మున్సిపాలిటీ అత్యవసర సమావేశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, అక్టోబరు 8 — గూడూరు పురపాలక సంఘం అత్యవసర సమావేశ ఇక్కడి జరిగింది.

మున్సిపాలిటీ తరపు చైర్మన్ శ్రీ పి. కోటారెడ్డి ముఖ్యాతిథి పేట పరిక సంఘంలో ఈదు చేస్తున్న పని దాన్ని సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు.

రైలు స్టేషనుకు వారితిపే ఉండరోడ్డులో ఎదుపక్కన నిర్మాణము పు 39 ఖుని సివరి షావులను అదేవి ఇవ్వడం గురించి ఈ ఒప్పందం రద్దు ఈ షావులనులీజుకు తీసుకున్నవారే ఎలా కిక ధ్వాలను కూడా తరించాలని సమావేశంలో తీర్మానించారు.

రూ 10 లకే రేడియో

బేటరీ పెట్టితో పని చేసే ట్రాన్సిస్టర్ పోర్టబిల్ రేడియో. అన్ని భాగాలకూ గ్యారంటీ

గల ఇపాన్ కరయారీ ప్రపంచంలో స్థానికంగా అన్ని ప్రదేశాలనుండి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పాకింగ్, పోస్టేజి రూ. 2-00 అదనం. కోలుకేసు ఉచితం. వి. పి. పి. కి కాయంది. నచ్చనిచో సొమ్ము వాపస చేయబడును.

American Trading Agency
Durgiana (R-3) Amritsar

ముఖ్యమంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి ఇటీవల సత్యవేడు తాలూకా, పరదయ్యపాళెంలో జరిగిన రైతు మహాసభలో పాల్గొన్నప్పటిచిత్రం. ఇందులో ప్రసంగిస్తున్నవారు ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి

పల్లెలు:బస్తీలు

సాలూరు : సాలూరు సమితి కేంద్ర కార్యాలయం వద్ద 16 వ తేదీన 28 వేదికలు మీద ఆవరేవన్‌ను కడ్డి హిందాయి. 14 వ తేదీ వరకు ఈ శిబిరాన్ని నిర్వహించారు మొదటి రోజున 1105 నిర్మాణాలు కాలంలో 750 మంది కుటుంబ నియంత్రణ పాటించి గలరనే ఆశాభావాన్ని సమితి అధ్యక్షులు శ్రీ సత్యన్నాయుడు, వి. డి. ఓ. రామయ్యలు వ్యక్తపరిచారు. ఇలా వైద్య అధ్యక్షుడు డాక్టరు రామమూర్తి పాల్గొన్నారు.

అమలాపురం : శ్రీ కొనసీమ కళాకారుల సంఘం అధ్యక్షుడు ఇక్కడి నాలవ తేదీ నుంచి గయిత్రి సమావేశాలు పూజలు. ఇలా పే లు పూర్ణ కళలతో ప్రతి రోజు జరిపారు. 14వ తేదిన తణుకుకు చెందిన శ్రీ ఎస్. బుద్ధి రామానుజాచారి "ఆదిత్య హృదయం" గురించి ప్రసంగించి మూడు పూజలు, గోపూజ, తులసి పూజల ప్రాముఖ్యతలను గురించి వివరించారు శ్రీ కె. వెంకటరత్నం ఆధ్యక్షత స్వాగతం చెప్పారు. శ్రీ ఆర్. శ్రీనివాసరావు వందన సమర్పణం చేశారు.

శంఖవరం : శంఖవరం పబ్లిక్ పోస్టు మాస్టరు శ్రీ యు. ఎస్. రామారావు ఆధ్వర్యంలో శంఖవరంలో సర్వజన పండర్యంగా పత్రికా సమావేశం జరిగింది. ఈ కింది కొత్త మొదటి పోస్టుగా సమితి జరిగినవి మ్యాక్సి పిడ్యూటి ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. సుబ్బారావు సభను ప్రారంభించారు. శ్రీ రామారావు కృషిని ప్రశంసిస్తూ రాయతులు వి. హెచ్. పి. రమణారావు ఎ ఎస్. మోహనదాసు, ఎస్. జి. మోహన్ దాస్, బ్యూరి రామారావు, ఓంకారం నారాయణయ్య యు ధర్మారావు ఎ. ఎ. సత్యనారాయణ, డి. వెంకట్రావు, ఎస్. విశ్వనాథం, కె. వీరరాజు, ఎ. బి. నాథులు ప్రసంగించారు. శ్రీ పి. నాగరాజు వందన సమర్పణతో సభ ముగిసింది.

తాపేశ్వరం : భారతీయ జనసంఘం మండల సమితి పర్యవేక్షణ సమావేశం శ్రీ దేవులపల్లి అనంతం అధ్యక్షతన మొన్న జరిగింది. ఈ కింది కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు : శ్రీ వల్లూరి పెద్దన తిరుపతి అధ్యక్షులు. శ్రీ పున్నమరాజు వెంకటరావు శ్రీ బట్టి సుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షులు. శ్రీ అడపా శ్రీనివాసరావు కార్యదర్శి శ్రీ కమిడి పేరయ్యశర్మ, శ్రీ ఎం. ఎస్. చౌదరి సహాయ కార్యదర్శులు. శ్రీ కొత్తపూరి సూర్యనారాయణ కోశాధికారి. సభ్యులు : సర్వశ్రీ గుత్తి వీరభద్రస్వామి, గాంధి, దేవులపల్లి వెంకటేశ్వర్లు కొవిగళ్ళనారాయణ మూర్తి, వానపల్లి సుబ్రహ్మణ్యం, ఏకుల సత్యనారాయణ, పద్మి వెంకట్రావు కర్రి రామకృష్ణారెడ్డి, జి. వెంకట్రావు, కందర్ప వీరభద్రరావు, చిట్టెల్ల సూర్యనారాయణ.

అనంతపురం : ఫిలిం పత్రికా రచయితలు ఇటీవల సమావేశమై నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు శ్రీ దేవళ్ళ సత్యనారాయణ అధ్యక్షులు శ్రీ పూజారి వరాయణ, కార్యదర్శి శ్రీ శెట్టిపల్లి కృష్ణమూర్తి, కోశాధికారి శ్రీ డి. ఆర్. ఎస్. రాజు సభ్యులు : శ్రీయుతులు నరసింహులు లక్ష్మీనారాయణ, కంది శేషగిరి, ఎం. ఎ. జయశంకరరావు కె. పి. స్వామి, డి. ఎ. కృష్ణమూర్తి, జి. నాగభూషణం, మోక్షగుండం శ్రీనివాసులు, బి. గోపీకృష్ణ, ఎం. ఆర్. నాగశంకర, కె. గోవిందరెడ్డి.

రాజమండ్రి : టౌన్‌హాల్‌లో 13 వ తేదీన కుమారి అన్నపూర్ణ భాగవతారిణి సీతా కళ్యాణం హరికథాగానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ పోతుల వీరభద్రరావు భాగవతారిణి కళాప్రతిభను ప్రశంసించి టౌన్‌హాల్ తరపున 125 రూపాయలు ఇచ్చి సన్మానించారు. మరికొంతమంది కళాభిమానులు యథోచిత రీతిని సత్కరించారు. టౌన్‌హాలు వారు కళాప్రదర్శనకు చేస్తున్న సహకారం భాగవతారిణి కళానైపుణ్యాలను గురించి శ్రీయుతులు బొగ్గా వాసయ్యశాస్త్రి, వసంత నాగేశ్వరరావు, ఏడిద సిద్ధాంతి మాట్లాడారు. పైలన్ శ్రీ కిలివర్ వందనాలు. మృదంగం శ్రీ వారణాసి యజ్ఞనారాయణ వాయించారు.

హిందూపురం : మొన్న ఇక్కడ రెండంతస్తుల లాడ్జి గోడలు ప్రారంభోత్సవ జరిగింది. లాడ్జి గ యజమాని శ్రీ సుబ్బారావుమ్మగల ఇవ్వడం వలన ఈ బూలాడుతో అతిథి సత్కారమొదలాయి. నాటక పోటీలు జరిగాయి. బృందం సంగీతకచేరీ జానపదుల నృత్యాలు జరిగాయి. ప్రకాశ్ జి. జాతీ సమావేశాలు కార్యక్రమం జరిగింది.

తాడేపల్లిగూడెం : అసిస్టెంట్ గ్రేడ్ సర్వేయర్ ఏ. శ్రీనివాసులు ఇటీవల గూడెం వెంకటాచయ్య గౌరవార్థం తాడేపల్లిగూడెం వాణిజ్య మండలి అభ్యర్థనపై సత్కారం చేశారు. కొమ్మరిగ్ శ్రీ మంతుల్లపల్లి కాళేశ్వరరావు సభలో ప్రసంగించారు.

తుని : స్థానిక వస్త్ర కమిటీవారు పావులూరు మాలల సంఘం వారు ఇటీవల శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సమావేశమై ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు : అధ్యక్షులు శ్రీ గొన బత్తుల అప్పారావు, ఉపాధ్యక్షులు శ్రీ పైల పాపయ్యమూర్తి, కార్యదర్శి శ్రీ పిల్లా కన్నారావు సహాయ కార్యదర్శి శ్రీ గొడుపల్లి కొడ్డురావు కోశాధికారి శ్రీ ధాసరి పీర్రాజు.

మంగళగిరి : స్థానిక బ్రహ్మరంభ మల్లేశ్వరస్వామి దేవాలయంలో పత్రికా పూజలు వైభవంగా జరిగాయి. ఇందుకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, మేనేజరు శ్రీ మస్తానరావు, శ్రీ అచ్యుతరాయణ కృష్ణ చేశారు. పాత మండి శ్రీగిరిలో వి శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ దేవాలయంలో కూడా సవరాతి పూజలు. ఉత్తరాయణ దేవాలయ అర్చకులు శ్రీ సంగాని వీరరామయ్య కృపవల వైభవంగా జరిగాయి.

ఆకాశవాణి

బుధవారం, అక్టోబరు 25

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 బజారు ధరలు 6.55 రామసంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 హైదరాబాద్ వలె. 8.00 ఆంగ్లంలో వార్తలు మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. సినీ సంగీతం 1.00 మహిళాసమాజం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 లలిత సంగీతం: పద్యపఠనం. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 వాద్యబృందం. 6.30 పంటపేరులు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 వెలుగు బాట. 7.30 ప్రజాస్వామ్యంలో వనితల పాత్ర ప్రవచనం. 7.40 లలితసంగీతం. 8.00 ప్రకటనలు 8.30 చిత్రతరంగిణి. సినీ సంగీతం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.45 అమృతవాణి. 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 వాద్య గోష్ఠి 7.00 తెలుగులో వార్తలు. 7.15 వ్యాపారిణారి కృతులు: టి. టి. సీత 7.45 సుగం సంగీత 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 మహిళా సమాజం. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 చిత్రసీమ. 1.50 తెలుగులో వార్తలు. 2.00 చిత్రసీమ. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 లలిత సంగీతం 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం. 6.30 వ్యాపారిణారి కృతులు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 తెలుగు పాట. 7.30 భారతదర్శనం 7.55 విరామసంగీతం. 8.00 ప్రకటనలు 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.45 షేక్ హుస్సేన్ సాహెబ్ క్లారినెట్. 10.40 వాతావరణ సూచన జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

283. మీ (1060 కిలోసై)

మ॥ 2.00 చిత్రఎఫ్ ఎ. 2.20 సుగం సంగీత్, 2.50 సుగంసంగీత్, సా॥ 10.00 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 విరామ సంగీతం 6.45 సంగీతామృతం, 8.45 చిత్రగానం, 9.45 వాద్య సంగీతం. వీణ 10.30 మధురగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం. 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 6.00 విరామ సంగీతం. 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు, 12.00 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.30 మద్రాస్ ఎ వలె. 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 మద్రాస్ ఎ వలె. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.00 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.30 సుభాతం నాటిక. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీతమంజరి, 7.30 చిత్రగానం, 8.00 ఆంగ్లంలో 8.45 వాద్యసంగీతం. 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన. ప్రసార సమాప్తి.

శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు నటనావైదుష్యం

తిరువూరు సన్మానసభలో ప్రముఖుల ప్రశంస

తిరువూరు అక్టోబరు 23— శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లుకు నాటక మాదిపాటి వెంకటేశ్వరావు టౌన్ హాలులో ఉన్నతి మువి ఫీ శ్రీ యు. రామ మేనేజరు అధ్యక్షతన సన్మానం జరిగింది. ఎస్ ఇ. ఇ. శ్రీ కృష్ణమూర్తి పర్యింపన పేరిక్షణకి ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మారేళ్ల సుబ్బారావు అతిథులను ఆహ్వానించారు. ఆహ్వాన సంఘ గౌరవాధ్యక్షులు శ్రీ వి. ఎల్. ఎం. ప్రసాద్ తులసి పరిచయం చేశారు. డి. రమణదేవి వార్తన చేశారు శ్రీ సువారావు రామచంద్రరావు ప్రారంభోపన్యాసం చేశారు.

శ్రీయుతులు పెద్దిరాజు వేణుగోపాల కృష్ణమూర్తి, పురాణం కుమార పవనశాస్త్రి, వల్లంకి నరసింహశాస్త్రి కొలిపాక వీరాస్వామి, మారేళ్ల సుబ్బారావు పురిపాటి వెంకటేశ్వరు నాటకరంగంలో చేసిన కృషిని శ్లాఘిస్తూ ఉన్నారు. చివరకు.

ఆహ్వాన సంఘం కార్యదర్శి శ్రీ గోపాల నాగేశ్వరావు సన్మానపత్రం రు 216 లు బహూకరించారు. శ్రీ ముక్కుంటు ఉదయ మోక్షేశ్వరశాస్త్రి పురిపాటి నూతన పద్యాలు బహూకరించారు.

శ్రీ వెంకటేశ్వర్లు తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

పిదప సరస్వతి పేట శ్రీ బెల్లంకొండ సుబ్బారావు డ్రమాటిక్ అప్పు కాలేజి వారిచే "శ్రీకృష్ణపాండవీయం", శ్రీ పి. రామమూర్తి "దుర్యోధన" పాత్రధారి, శ్రీనివాస డ్రామాటిక్ వారు "మరోప్రస్థానం" ప్రదర్శించారు.

శ్రీ మారేళ్ల సుబ్బారావు వందన సమర్పణం చేశారు.

వర్తమాన గాయకుల ప్రోత్సాహక పథకం

రాష్ట్ర సంగీత, నాటకఅకాడమీ సిద్ధం చేసినట్టు తెనాలిలో శ్రీ కె. వి. సుబ్బారావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి అక్టోబరు 23— సాధిక శ్రీ త్యాగరాజ గానసభ ప్రథమ వార్షికోత్సవం ఇటీవల శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం కల్యాణమండపంలో జరిగి దీనిలో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి సంయుక్త కార్యదర్శి, రాష్ట్ర సంగీతసభల సమన్వయ కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి డాక్టరు ఆర్. శ్రీనివాసాచార్య స్వాగతం పలికారు.

శ్రీ సుబ్బారావు ప్రసంగిస్తూ, శాస్త్రీయ సంగీతం అవశ్యకతను గురించిన్నుడు దానికి ప్రచారం జరగవలసిన అవసరం ఉన్నదని, అందుకు ప్రజల ప్రోత్సాహం, విద్వాంసుల సహకారం కావాలనెను. అది బ్రహ్మ విద్య కాదని, ప్రయత్నించిన్తే శాస్త్రీయ సంగీతంలో అభిరుచి కలుగుతుందని శాస్త్రీయ సంగీతం. త్యాగరాజ కీర్తనలను పరిశీలించుకోవలసి వుందనీ మన పిద్వాంసులకు అవకాశం ఇచ్చి ప్రోత్సహించవలెనని యువకులకు కూడా ప్రోత్సాహం ఇవ్వవలెనని అభిప్రాయపడ్డారు.

వర్తమాన గాయకులకు ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఒక పథకాన్ని కేంద్ర సంగీత నాటక అకాడమీ సమర్పించి అంతకం అమలుపరచేందుకు రు. 15 వేల ఆర్థిక సహాయం కోరామని ఆ పథకం క్రింద వర్తమాన గాయకులను, వాద్యకారులను కొంత మందిని ఎన్నుకొని వారిచేత కచేరీలు చేయించి, వారిచేత్ర ప్రతిభలన్ను సమాఖ్యాయ ఫలితచేయబడ్డ కచేరీలు పెట్టించి వాటి సంగీత ఎక్కువ కొంత ఆర్థిక సహాయం చేయడానికి ఏర్పాటు అయిన తెలియాలని.

అదేవిధంగా ఉన్నత మ్యూజిక్ మేకర్స్ అనే పేరుతో త్యాగరాజ సభను ప్రారంభిస్తూ సంగీత ద్రుపదిక్ సంగీతంలో భక్తికి ప్రధ్యాన్యం ఇంకా లేనప్పుడు సుస్వర రచయిత శ్రీ కొడాలి వీరరాఘవాచార్యులు సంగీతం ఎంత మోక్షప్రదమైన లక్ష్యం. అనుచదాన్ని పొందడమని అన్నారు. శ్రీముల్లంటి సదాశివశాస్త్రి మాట్లాడుతూ గానసభ చోట ఎవరికైనా కలగచేయవలెనని, ఇతరులకు నేర్పడానికి స్థిరమైన మందిరం, పాఠశాల ఏర్పాటవలెనని అన్నారు.

"గాన మహాకవి" శ్రీ మంగళంపల్లి బాల మురళీకృష్ణ పాటకచేరి జరిగింది. ప్రతి కీర్తనలు యోగిన శ్రీ లలితాపురం ఉపేంద్రన్ మృదంగంతో సమాకరించారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్

తెనాలి అక్టోబరు 23— స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశం ఇటీవల జరిగింది. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు : అధ్యక్షులు : డాక్టరు బి. సుబ్బయ్య, ఉపాధ్యక్షులు : డాక్టరు టి. సుబ్బయ్య, కార్యదర్శి : డాక్టరు కె. రవీంద్ర బాబు సంయుక్త కార్యదర్శి : డాక్టరు జి. వెంకటేశ్వరరావు.

గుంటూరులో జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డాక్టరు శ్రీ కె. ఆర్ పురోహిత్ పిల్లల వ్యాధులను గురించి ఉపన్యసించారు.

పైర్మన్‌ల సంఘం

తెనాలి, అక్టోబరు 23— స్థానిక ప్రయివేట్ పైర్ మెన్స్ అసోసియేషన్‌వారు శ్రీ శ్రీకాకుళపు స్వగృహ ఆవరణంలో ఇటీవల సమావేశమై ఈ కింది వారిని నూతన కార్యవర్గానికి ఎన్నుకొన్నారు : అధ్యక్షులు : శ్రీ కె. నాగభూషణం, ఉపాధ్యక్షులు : శ్రీ పి. సుబ్రహ్మణ్యం, కార్యదర్శి : శ్రీ జి. హెచ్. సుందరశర్మ. సంయుక్త కార్యదర్శి : శ్రీ పి. ఎం. ఎల్ ఎ. ఎస్ ఎ. ప్రసాద్, కోశాధికారి : శ్రీ కె. రాజాకృష్ణమూర్తి.

రోటరీక్లబ్బు సమావేశం

తెనాలి, అక్టోబరు 23— స్థానిక రోటరీ క్లబ్బు వారు ఇటీవల "ఇంటర్‌క్లబ్" వారోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా డాక్టరు బి. పుల్లయ్య అధ్యక్షత వహించారు. శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తి ఇంటర్‌క్లబ్ ఉద్యమం ప్రాముఖ్యతను వివరించారు. తాలూకా హయ్యర్ సెకండరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. ఎస్. ఆర్. కె. శర్మ, ఇంటర్‌క్లబ్ క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ కె. సుందరరామమూర్తి కార్యదర్శి శ్రీ డి రాజారామ్ కుమార్ కూడా ప్రసంగించారు.

అంతకుముందు రోటరీక్లబ్బు సభ్యులు శ్రీ జి. వి. మహేశ్వరరావు స్థానిక పురపాలక సంఘ సభ్యులుగా ఎన్నికైనందర్భంగా రజ్జు తొడిగి అయనకు అభినందనలు తెలిపారు. ప్రత్యేకంగా డాక్టరు రామమనోహర్ లోహియా మృతికి సంతాప సూచకంగా సభ్యులందరు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యదర్శి శ్రీ టి. వి. శాస్త్రి వందన సమర్పణం చేశారు.

సూజీవీడు కాలేజి విద్యార్థుల సమ్మె విరమణ

సూజీవీడు, అక్టోబరు 23— ఆంధ్ర యూనివర్సిటీ పైనీ ఫార్మసీ హాస్టిలిచ్చిన దృష్ట్యా మోడిఫైడ్ రెస్క్యులేషన్స్ ప్రవేశపెట్టడం పట్ల నిరసనగా తాము సాగిస్తున్న సమ్మెను విరమించడానికి సూజీవీడు డి. ఎ. ఆర్. కాలేజి విద్యార్థి సంఘం నిర్ణయించినట్టు సంఘం అధ్యక్షులు తెలియజేశారు.

అందువల్ల 23 నుంచి క్లాసులకు హాజరు కావలసిందిగా అయిన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

నిడుబ్రోలులో హయ్యర్ సెకండరీ స్కూలు కొత్త భవనం

మంత్రి శ్రీ వి. బి. రాజుచే ప్రారంభోత్సవం

నిడుబ్రోలు, అక్టోబరు 23— ఉపాధ్యాయులు నవసమాజానికి రూపురేఖలు దిద్దేవారని, పదువులో మాత్రమేకాక జాతీయ జీవనంలో తగిన పాత్ర వహించి సంఘాన్ని మార్చుచేయడానికి నేటి అనుభవంతో బాలురకు త్యాగబుద్ధి అలవడునట్టుగా చేయగలరని రెవిన్యూ, సివిల్ సప్లయిశాఖల మంత్రి శ్రీ వి. బి. రాజు పేర్కొన్నారు.

జిల్లా పరిషత్తు హయ్యర్ సెకండరీ పాఠశాల సైన్సు విభాగం కొత్త భవనానికి ఇటీవల మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ ఉన్నత పాఠశాల విద్యార్థిగా తన గత స్మృతులను గుర్తుకు తెస్తూ ప్రాకరిని, పాఠశాలను ఒకే విధంగా పోల్చవచ్చునని, ఫ్యాక్టరీలలో కార్మికులు కాలిటీ వస్తువులను ఉత్పత్తిచేయడం ఉపాధ్యాయులు పాఠశాలలో ఉత్తమ యువకులను తయారుచేస్తారని మంత్రి పేర్కొనగలరని.

విద్యార్థులు త్యాగరహితులై సమ్మెలు చేస్తుండడంపట్ల ఆయన విచారాన్ని వెలిబుచ్చారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎం వెంకటరత్నం ఈ సభకు అధ్యక్షత వహించారు. పేడూరు నాగేశ్వరరావు పతికులను ఆహ్వానించారు. మంత్రికి స్వాగత పత్రాలను సమర్పించారు. పాఠశాల ఎదిగినను తీసుకు గురించి శాఖ సభ్యుడు శ్రీ పి. ఎ. ప్రసాదరావు వివరించారు. చిన్నం రామయ్య వందన సమర్పణ చేశారు.

మోతుకూరు హైస్కూలు విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం

నల్గొండ అక్టోబరు 23— విద్యార్థులు వారి బాధ్యతలను గురించి, కృషిచేసి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తేవడంలో నల్గొండ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె రామకృష్ణారెడ్డి జిల్లాపరిషత్తు హయ్యర్ సెకండరీ పాఠశాల విద్యార్థుల సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ ఇటీవల విజ్ఞప్తిచేశారు. అర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అన్నివిధాల అవకాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

పదువుపై మనస్సును కేంద్రీకరించి, క్రమశిక్షణను అలవరచుకుని సవలసంధిగా ఆయిన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

మోతుకూరు సమితి అధ్యక్షులు శ్రీ పుచ్చిపోతురెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి చింతిన్లి సమితి అధ్యక్షులు శ్రీ పి. మల్లారెడ్డిలు ఎనంగించారు.

జిల్లాపరిషత్తు అధ్యక్ష పదవిస్వీకరించిన సందర్భంలో మోతుకూరు సమితి ఉపాధ్యాయ సంఘం శ్రీ రామకృష్ణారెడ్డికి సన్మానం చేశారు. శ్రీ సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

అటవీశాఖ అధికారిపై హత్యాప్రయత్నం

బిర్లూటీ వద్ద దొంగరవాణా ముఠా దుండగం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, అక్టోబరు 23— అడవి ఎర్రచందనం చెట్టు నరుకుతున్నారని సమాచారం తెలుసుకొని అక్కడికి వెళ్ళిన అటవీ అధికారి పై దుండగులు కత్తులతో దాడి చేసారు. ఈ సంఘటన కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకా బిర్లూటీ వద్ద దొంగరవాణా ముఠా దుండగం జరిపినట్టు తెలియవచ్చింది.

కర్నూలు, అక్టోబరు 23— అడవి ఎర్రచందనం చెట్టు నరుకుతున్నారని సమాచారం తెలుసుకొని అక్కడికి వెళ్ళిన అటవీ అధికారి పై దుండగులు కత్తులతో దాడి చేసారు. ఈ సంఘటన కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకా బిర్లూటీ వద్ద దొంగరవాణా ముఠా దుండగం జరిపినట్టు తెలియవచ్చింది.

పత్తికొండ నుంచి సిద్ధాపురం వెళ్ళే మార్గంలో 30 మంది వ్యక్తులతో కలసి వెడుతుండగా 17వ తేదీ తెల్లవారుఝామున పురాణి వద్ద డివిటి రేంజి అధికారి వీరిని మాపి దుండగులు తప్పించుకోవాలని కోరారని పోలీసు డివిజనల్ అధికారి తెలియచేశారు.

హైదరాబాద్‌లో యాజ్ఞవల్క్య సంఘం కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్ అక్టోబరు 23— ఇక్కడి సుల్తాన్‌బజార్‌లో శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో ఇటీవల యాజ్ఞవల్క్య సంఘం అసాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు :

"పద్మశ్రీ" స్థానం నరసింహరావు అధ్యక్షులు. శ్రీయుతులు వి. సుదర్శనరావు వేణుగోపాల్, శ్రీనివాసభట్ట జోషి, మనోహర్ రావు కులకర్ణి ఉపాధ్యక్షులు, శ్రీ ఎస్. శ్రీ దుర్గయ్య కార్యదర్శి శ్రీ కె. హనుమంతరావు, శ్రీ జి. కె నారాయణరావు సంయుక్త కార్యదర్శులు. శ్రీ జి. రామలింగేశ్వరరావు కోశాధికారి.

యాజ్ఞవల్క్య దేవాలయానికి సహకార గృహ నిర్మాణ పథకాన్ని ఏర్పాటు చేయవలెనని, ఇళ్ళ కాలనీని నిర్మించుకోవలెనని, యాజ్ఞవల్క్య జయంతిని జరుపవలెనని శ్రీ తోలేటి రామకృష్ణరావును సంఘపు గౌరవ న్యాయ సలహాద

"విద్యార్థుల మేలుకే నిబంధనలు సవరణలు"

నిడదవోలులో విద్యామంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడదవోలు, అక్టోబర్ 23— డిగ్రీ పరీక్షలస్వీకారాలను ఆంధ్రవిశ్వవిద్యాలయం అధికారులు కొత్త మోడిఫైడ్ రెగ్యులేషన్స్‌ను ప్రవేశపెట్టడానికి ముందు చర్చించలేదని విద్యామంత్రి శ్రీ టి. రామారావు ఇక్కడ కాంపులో వుండగా 'ఆంధ్రజ్యోతి' విలేకరి అడిగిన అనేక ప్రశ్నలకు ఈ కింది విధంగా చెప్పారు:

ఒకే విధమైన విద్యా బోధన వుండాలనే ఆలిండియా కర్టయాసుసారంగా ఆంధ్ర యూనివర్సిటీ వి.యు.సి. డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టింది మంత్రి పేర్కొన్నారు. అన్నిటా విద్యార్థి ప్రతి సంవత్సరాంతాన పరీక్షకు కూర్చునేవలసి వున్నది. మొదటి రెండవ సంవత్సరాలలో బాలకు సంబంధించిన పుస్తకాలు పూర్తి అవగా, మూడవ, సంవత్సరాంతాన గ్రూపులు హోలు వుతాయని మంత్రి సెలవిచారు.

విద్యార్థుల కోరికను కొత్త మోడిఫైడ్ రెగ్యులేషన్స్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని మంత్రి తెలియజేశారు. కొత్త నిబంధనలను గురించి తప్పుడు సమాచారంతో విద్యార్థులను పెడమార్గం పట్టిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు, యదార్థాన్ని ఎరుకపరచి విద్యార్థులను సక్రమ మార్గాన మరల్చవలసిందిగా అధ్యాపకులను మంత్రి శ్రీ రామారావు కోరారు.

విద్యార్థుల తలిదండ్రులు ముందుకువచ్చి పరిస్థితిని అర్థం చేసుకుని శ్రద్ధతో విద్యాభ్యాసం చేయునట్లుగా వలహాయిచ్చి కళాశాలలో వాతావరణం సజావుగా కొనసాగుచు వుండడానికి దోహద మివ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.



"ఉమ్మడి కుటుంబం" రజతోత్సవంలో ముఖ మంత్రి సత్యమణినుంచి బహుమతులను అందుకొంటున్న శ్రీమతి సావిత్రి గణేశన్, శ్రీ ఎన్ టి. రామారావు, చిపరి దృశ్యంలో ఉత్సవానికి వస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని చూడవచ్చు

క్రీడాభిరామం

లండన్ హాకీ పోటీలలో ఇండియాకు తృతీయస్థానం

పశ్చిమ జర్మనీకి ఛాంపియన్‌షిప్

లండన్, అక్టోబర్ 23—

ఇక్కడ జరిగిన ప్రి ఒలింపిక్ హాకీ టోర్నమెంట్‌లో ఇండియాకు తృతీయస్థానం లభించింది.

ఇక్కడ మొన్న జరిగిన ప్రి ఒలింపిక్ హాకీ టోర్నమెంట్‌లో పశ్చిమ జర్మనీ 5-1 స్కోరుతో బ్రిటన్‌పై గెలుపొందినది దీనితో పశ్చిమ జర్మనీ అనధికారంగా ప్రి ఒలింపిక్ హాకీ టోర్నమెంట్ ఛాంపియన్ షిప్ లభ్యమైనట్లే.

పైటిల్ లభ్యం చేసుకొనడానికి పశ్చిమ జర్మనీకి ఇక ఎటి అడ్డంకి లేదు

ఈ టోర్నమెంట్‌లో ఇండియాకు తృతీయస్థానం లభించింది మూడో స్థానం కోసం జరిగిన మరొక మ్యాచ్‌లో ఇండియా ద్వితీయ స్థానం. పాకిస్తానుకు నాలుగవ స్థానం లభించాయి.

117 పరుగులతో న్యూ ఇండియా క్లబ్ విజయం

విజయవాడ క్రికెట్ లీగ్ ఫలితాలు

విజయవాడ, అక్టోబర్ 23— కృష్ణా జిమ్ఖానా గ్రౌండ్సులో జరిగిన విజయవాడ క్రికెట్ లీగ్ "ఎ" డివిజన్ మ్యాచ్‌లో న్యూఇండియా క్రికెట్ క్లబ్ 117 పరుగులతో సంయుక్తపాఠశాలపై విజయాన్ని సాధించింది.

శ్రీనివాసన్ చేసిన 99 పరుగుల వల్ల న్యూ ఇండియా క్రికెట్ క్లబ్ విజయాన్ని సాధించగలిగింది.

స్కోరు వివరాలు:— న్యూ ఇండియా క్రికెట్ క్లబ్: — అయిదు వికెట్లకు 212 పరుగులు (శ్రీనివాసన్ 99 నాటౌట్, రఘు 47, రామానుజం 26 నాటౌట్). సంయుక్త పాఠశాల ఆల్ ఔట్ 95 (శంకర్ 40 నాగభూషణం అయిదు వికెట్లకు 28, శ్రీనివాసన్ నాలుగు వికెట్లకు 28).

లయోలా కాలేజీ గ్రౌండ్సులో జరిగిన మరొక బి. డి. జన్ లీగ్ మ్యాచ్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ మూడు వికెట్లతో కాలేజ్ స్టుడెంట్స్ క్రికెట్ క్లబ్‌ను ఓడించింది.

స్కోరు వివరాలు: కాలేజ్ స్టూడెంట్స్ క్రికెట్ క్లబ్ 26 (రామచంద్రరావు నాగార్ రెండు వికెట్లకు 2 మూర్తి రెండు వికెట్లకు 6) ప్రభుత్వ పాలిటెక్నిక్ ఏడు వికెట్లకు 27 (రంగనాథన్ మూడు వికెట్లకు 10, చంద్రశేఖర్ నాలుగు వికెట్లకు ఆరు).

విన్సు సి.డబ్ల్యు. సి గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో నెస్సెస్ క్రికెట్ అసోసియేషన్ ఆరు వికెట్లకు ఫ్రెండ్స్ యూనియన్ క్రికెట్ క్లబ్‌ను ఓడించింది.

స్కోరు: ఫ్రెండ్స్ యూనియన్ క్రికెట్ క్లబ్ 61 (రామరాజేంద్ర 20, బాబూరావు మూడు వికెట్లకు 18, రామమోహన్ రెండు వికెట్లకు 21, డి. ఆర్. వి. ప్రసాద్ రెండు వికెట్లకు 12). నెస్సెస్ క్రికెట్ అసోసియేషన్: నాలుగు వికెట్లకు 65. (డి. వి. రావు 20, టి. ఎస్. ఆర్. మూర్తి 17 నాటౌట్, డి. ఆర్. వి. ప్రసాద్ 17 నాటౌట్, వి. నారాయణ రెండు వికెట్లకు 18).

బొలారం రిక్రియేషన్ క్లబ్

జట్టు ఓటమి

హైదరాబాద్, అక్టోబర్ 23— విక్టరీ మైదానంలో జరిగిన ప్రారంభమైన ఎల్. ఎస్. రెడ్డి మెమోరియల్ ట్రోఫీ రెండవ డివిజన్ వాలీబాల్ లీగ్ ఛాంపియన్ షిప్‌లో ఎ. ఓ. పి. సెంటర్ జట్టు 15-4, 15-8 స్కోరుతో బొలారం రిక్రియేషన్ క్లబ్‌ను ఓడించింది.

విద్యుత్తుకి సరఫరా నిలిచిపోవడంవల్ల హైదరాబాద్ కెలిఫోర్నియా ఇ ఎమ్ ఇ. సెంటర్ల మధ్య జరిగిన మ్యాచ్ పూర్తికాలేదు. మొదటి గేమ్‌లో కెలిఫోర్నియా జట్టు గెలుపొందింది

సౌత్ సెంట్రల్ రైల్వే అథ్లెటికలహోదారు శ్రీ ఎమ్. ఎ. ఆల్రిడ్ తొలుత ఛాంపియన్ షిప్‌ను ప్రారంభించారు. రెఫరీయింగ్ ఆఫీసర్ శ్రీ కె. ఆర్. నరసారెడ్డి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ స్వాగతం చెప్పారు.

సిద్ధిపేట చైర్మన్‌గా కమ్యూనిస్టు అభ్యర్థి

రాజమల్లయ్య ఎన్నిక

హైదరాబాద్, అక్టోబర్ 23— మెదక్ జిల్లాలో ప్రముఖ వ్యాపార కేంద్రమైన సిద్ధిపేట మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్‌గా కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రాజమల్లయ్య ఎన్నికయ్యారు. ఆయన ప్రతిస్పర్థిగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రామకృష్ణయ్య పోటీ చేశారు

మునిసిపల్ కౌన్సిలర్ల మొత్తం 20 మంది సభ్యులున్నారు. ఇద్దరికి చెరి ఏడు ఓట్లు వచ్చిన కారణంగా టాస్ వేయగా ప్రతిభ కలిసి ఎన్నికను నిర్ణయించారు.

దీనితో రాష్ట్రంలో నాలుగు మునిసిపాలిటీల చైర్మన్ పదవులను మితవాద కమ్యూనిస్టు అభ్యర్థులు ఎన్నికయ్యారు. ఆదిలాబాద్ నిజామాబాద్ సామర్లకోట మునిసిపాలిటీలకు కూడా చైర్మన్లుగా మితవాద కమ్యూనిస్టు అభ్యర్థులు ఎన్నికయ్యారు.

అమ్మం మునిసిపాలిటీ చైర్మన్ పదవికి మార్క్సిస్టు కమ్యూనిస్టు ప్రతినిధి ఎన్నికయ్యారు.

రామకోటికి చెందిన పందిళ్ళు, విగ్రహాలు దగ్ధం

ఏలూరులో సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, అక్టోబరు 23— విగ్రహ ప్రతిష్ఠాదులతో స్థాపించిన శ్రీ రామలింగేశ్వరస్వామివారికి కోటిలింగాలు, కోటి కుంకుమార్చన, కార్తీకమాసం "దీప యాగం" "పవిత్రోత్సవం" "శ్రీరామ కళ్యాణం" "సత్యనారాయణవ్రతం"తో ప్రతిరోజు జరుపబడు ఉపన్యాసాలు శ్రీ రొంపిచర్ల అయ్యావారి ఆధ్వర్యాన 140 రోజులు ఏలూరు మోతీ గంగరాజు పార్కులో జరపడానికి ఏర్పాట్లు చేసి గత మూడు నెలల నుంచి జరుపుతున్నారు. కాని నిన్న సాయంత్రం సుమారు నాలుగు గంటలకు సంభవించిన అగ్ని ప్రమాదంలో దీనికి సంబంధించిన విగ్రహాలు, పందిళ్ళు మొత్తం అగ్నికి ఆహుతి అయిపోయాయి.

ఈ అగ్నిప్రమాదం ఎలా జరిగిందో తెలియకుండా ఉన్నది. పలువురు పలుధాలా చెప్పుకొంటున్నారు.

అనంతపురం కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా శ్రీ బి. వి. సుబ్బరాజు

అనంతపురం, అక్టోబర్ 23— కొనవ మండలి ఎన్నికలు శ్రీ బి. వి. సుబ్బరాజు మొన్న సాయంత్రం ఇక్కడ జరిగిన సమావేశంలో అనంతపురం మునిసిపల్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.

శ్రీ సుబ్బరాజుకు 15 ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి శ్రీ జగదీశ్ సింగ్‌కు 14 ఓట్లు వచ్చాయి

కర్నూలు వైస్ చైర్మన్‌గా శ్రీ హామీదుల్లాషరీఫ్ ఎన్నిక

కర్నూలు, అక్టోబర్ 23— మొన్న సాయంత్రం ఇక్కడ జరిగిన మునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా శ్రీ హామీదుల్లా షరీఫ్ ఎన్నికయ్యారు.

శ్రీ హామీదుల్లాషరీఫ్‌కు 28 ఓట్లు రాగా శ్రీ టి. కె. ఆర్. శర్మకు ఎనిమిది ఓట్లు వచ్చాయి.

చైర్మన్ శ్రీ కె. నాగిరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

"సాహితీసదస్సు" వార్షికోత్సవం

గుంటూరు, అక్టోబరు 23— స్థానిక "సాహితీ సదస్సు" ప్రథమ వార్షిక సమావేశం మొన్న "విద్యాభోధక" శ్రీ పాముల పాటి బుచ్చి నాయుడు అధ్యక్షతన జరిగింది. సదస్సు అధ్యక్షులు డాక్టరు కె. సదాశివరావు స్వాగతం చెప్పారు.

శ్రీ బుచ్చినాయుడు తమ అధ్యక్షోపన్యాసంలో గుంటూరు పట్టణంలో ఇటువంటి సాహితీ సంస్థ ఎంతైన అవసరమని, దీని వల్ల సలుమూలల ఉన్న పూర్వపుమిత్రులు, కవులు, రచయితలు కలిసికొనే అవకాశం ఉన్నదని, ఇటువంటి ఏర్పాట్లు కావించిన డాక్టరు కాపనేని సదాశివరావు దంపతులు అభినందనీయులని అన్నారు.

తెలుగులెంక శ్రీ తుమ్మల సీతారామమూర్తి, పండిత కొత్తపత్యనారాయణశాస్త్రి, నవయుగ కవి చక్రవర్తి శ్రీ జి. శాస్త్రి, డాక్టరు పి. దక్షిణామూర్తి, శ్రీయుతులు బొడ్డులూరి నారాయణరావు, ఎన్. విద్యయ్య, కవి ధనేకుల వెంకటేశ్వరరావు, అమరేంద్ర ప్రభృతులు తమ రచనలను వినిపించి, మాతృభాషాభివృద్ధికి కృషి చేస్తున్న సదస్సు కార్యక్రమాలను ప్రశంసించి, దీనికి ఉజ్జ్వలమైన భవిష్యత్తు ఉన్నదని పేర్కొన్నారు.

ప్రథమంలో కార్యదర్శి శ్రీ కొల్లా శ్రీకృష్ణారావు వివేదికను సమర్పిస్తూ, గత సమావేశాలలో ప్రత్యేక ప్రసంగాలు చేసిన వారికి, ప్రత్యేకసమావేశాలను ఏర్పాటుచేసిన డాక్టరు సి. శోభనాద్రి, డాక్టరు జి. యతిరాజులు, శ్రీ పడాల కోటయ్య నాయుడు, శ్రీ బి. హనుమంతరావుకు సదస్సు తరఫున అభినందనలను అందచేశారు.

శ్రీ కొండేటి వెంకట కవి కృతజ్ఞతాభివందనలతో సమావేశం జయప్రదంగా ముగిసింది.

హైదరాబాద్, అక్టోబరు 23— అదోని లోని రాయలసీమ మిల్స్ యాజమాన్యానికి, ఉద్యోగులకు మధ్య నిర్వర్తిస్తున్న పారిశ్రామిక వివాదం పరిష్కారాన్ని పారిశ్రామిక ట్రిబ్యునలకు ప్రభుత్వం అప్పగించింది.

'దేవాలయ నిధులను సహకార సంఘాలకు కేటాయించరాదు'

జనసంఘ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, అక్టోబర్ 23— దేవాలయాల నిధులు సహకార సంఘాలకు కేటాయించడం ధర్మానికి అపచారం చేయడమేనని భారతీయ జనసంఘ విభాగ కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు ఒక ప్రకటనలో తెలియ చేస్తున్నారు.

కుల మత రాజకీయాలకు అలవాలమయిన కోట్లాది రూపాయల నిధులను దుర్వినియోగము చేస్తున్న సహకార సంఘాలకు పవిత్రమైన దేవాలయ నిధులను అరలిందాలనే ఆంధ్రప్రభుత్వ నిర్ణయము భారతీయ ధర్మానికి అపచారం అవుతుందని. అంతే గాక పవిత్రభావంతో నిధులను, ఆస్తులను సమకూర్చిన దాతలకు అగౌరవ పరచడమవుతుందని ఆయన పేర్కొన్నారు.

ధర్మ నిధులను తీర్థవస్తువులు పున్న దేవాలయ పునరుద్ధరణకు భారతీయ సంస్కృతి, కళలు ప్రజలలోనికి చేరేట్లు వంటి కార్యక్రమాలకు వినియోగించుటకు భారతీయ ధర్మ సంస్కృతులను ప్రచారం చేయుటకు, పాండిత్యాన్ని సంపాదించిన పండితులను సన్మానించుటకు సంస్కృత భాషా ప్రచారానికి, భారతీయ ధర్మ సంస్థలకు ఆ నిధులను మాత్రమే వినియోగించాలని ఆయన కోరారు

విజయవాడలో మరొక సేవాదళానికి ప్రారంభోత్సవం

విజయవాడ, అక్టోబరు 23— మహాత్మా కల్పరల్ ఫెడ్రు సేవాదళానికి గురువారం పేట మహాంతీ మార్కెట్టు ప్రక్క సందులో 15 వతేదీన కార్యనిర్వాహకులు డాక్టరు టి. వి. ఎస్. వెంకటరావు ప్రారంభోత్సవం చేశారు. పిటి కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ వై. వి. రామారావు నాయుడు సభకు అధ్యక్షత వహించారు పిటి కాంగ్రెస్ జాయింటు సెక్రటరీ శ్రీసుబ్రహ్మణ్యం శ్రీ దామోదర్గా వర్ప్రసాదరావు శ్రీ అమరావు దుర్గారావు ఉపన్యసించారు. శ్రీ జూపల్లి సుబ్బారావు వందన సమర్పణం చేశారు.

గిరిజనాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు

భద్రాచలంలో సోమాలిలాండ్ సాంఘిక సంక్షేమ డైరెక్టరు అభినందన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, అక్టోబర్ 23— సోమాలిలాండ్ (తూర్పు ఆఫ్రికా) సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ మహమ్మద్ ఉమాఇస్సా భద్రాచలం గిరిజన సమితిని కడపిన నెలలో సందర్శించారు.

గుండాల, నెల్లిపాక సర్వాపురం దుమ్ముగూడెం గ్రామాలను ఆయన సందర్శించి వారి ఆర్థిక, సాంఘిక జీవనాలను గురించి ఎరికలించారు. విద్యా సంస్థలను ఆసక్తితో పరిశీలించి, గ్రామీణ కుటుంబాలను సందర్శించి, వారి జీవన పరిస్థితులను గురించి తెలుసుకున్నారు. భద్రాచలం పద్నాలుగు ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు మూడు గురుకుల సంస్థలను ఆయన సందర్శించారు. గిరిజనుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వ తీసుకొన్న కార్యక్రమాలకు ఆయన అభినందనలు తెలిపారు.

మూడు నాడుమళ్ళ క్షేత్రాలకు వందయాత్రి సమితి రు. 1,19 00 లను మంజూరు చేసింది. పత్రికలను, మొక్కలను గిరిజనులకు ఉచితంగా సమితి సమకూర్చి చేస్తుంది. ఈ మూడు నాడు మళ్ళ క్షేత్రాలు భద్రాచలం అంతర్వాక, మర్రిగూడెం గ్రామాలలో వున్నవి.

క్రిమి సంహారక మందులకై రు 11350 లను అదనంగా ఈ సమితి మంజూరు చేసింది ఈ సమితిలో గిరిజనుల ఆరోగ్యాభివృద్ధిని మెరుగుపరచడానికి ఈ ఎత్తుకాలు ప్రశంసనంగా ఉద్రేకపడడం జరిగింది.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు

తాడేపల్లిగూడెం అక్టోబరు 23— ఆంధ్ర నాటక కళాపరిషత్తు కార్యవర్గం 24 వ తేదీ సాయంత్రం మూడు గంటలకు గుడివాడ శ్రీ శరత్‌టాకీస్‌లో సమావేశమవుతుందని పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ ఏవల సూర్యనారాయణరావు ప్రకటించాడు.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబర్ 23—

వెండి 1 కిలోగ్రాము	386.00
" 10 గ్రాములు	3.90

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	491.00
పాలకొల్లులో	470.00
అమలాపురంలో	450.00

ధాన్యం

అక్కుమ్ము	31.13
వెంబర్లు	37.13

బియ్యం

అక్కుమ్ము	66.50
వెంబర్లు	73.02

అపరాలు

కందులు	170.00
మినుములు	170.00
పెసలు	140.00
పెసరలు	210 00
వేరుశనక్కాయ	95.05
వేరుశనగ పప్పు	143.75
వేరుశనగ నూనె	315.50

మద్రాసు మార్కెట్

(టెలిఫోనింగ్)

మద్రాసు, అక్టోబర్ 23—

వేరుశనగ నూనె	318.00
వేరుశనగ పిండి	41.00
వేరుశనగపప్పు	123.00
అముదపు నూనె	295.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, అక్టోబర్ 23— శ్రీ కె. అయ్యప్పకోటిరామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. ఫోన్ నెం. (43939)

[ధరలు 100 కి. గ్రా. లకు]

వరుసు	250.00	340.00
కందులు	175.00	180.00
ఎర్ర కందులు (తిన్నవి)	170.00	175.00
పెసలు	147.00	150.00
మినుములు	158.00	160.00
శనగలు	190.00	195.00
ఉలవలు	66.00	67.00
వత్తి గింజలు	65.00	64.00
నువ్వు నూనె	300.00	—
పెద్ద కందిపప్పు	250 00	252.00

సభలు - సమావేశాలు

"భూసేన" అవతరణ

కవూ నాదిపాలెం, అక్టోబరు 23— ఇక్కడి మెట్టమీద జరిగే సమావేశంలో తీరాంధ్ర పేర్కా బందరు వాగుదాల "భూసేన" అనే పేరుతో 29 వ తేదీన సంఘాన్ని స్థాపించనున్నట్లు బందేరు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టరు తులసి శోషేశ్వరరావు తెలియజేశారు.

రాష్ట్ర మహిళా జనసంఘం

విజయవాడ, అక్టోబరు 23— పశ్చిమ బెల్ట్ అయిదు, ఆరవ తేదీలలో ఖమ్మంలో జరుగనున్న జనసంఘం మహిళల సందర్శంగా అయిదవ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ప్రత్యేకంగా మహిళలకు సమావేశం తలపెట్టి ఆంధ్ర ప్రాంతం మహిళా జనసంఘం నాయకురాలు శ్రీమతి వస్వత తర్థిని ఉపన్యసిస్తారని రాష్ట్ర కన్వీనరు శ్రీమతి జూపూడి హైమవతీదేవి ప్రకటించారు.

తలనొప్పా?

మటుమాయమగుటకు

ఒకే ఒక

సారిడన్ 'రోష్' చాలును!

వంటినొప్పి, ఒంటినొప్పి మరియు జలుబు నొప్పికి కూడ సారిడన్ ఉత్తమమైనది. సారిడన్ నొప్పిని పోగొట్టుటయే గాక, హాయి సవోత్సాహములను కూడ కలిగించును! పిల్లలకు ½ నుంచి ¼ బిళ్ళ వరకు మాత్రమే చాలును.

'రోష్' తయారు చేసిన ఏకైక దిగ్విజయదారులు:

వాల్టాస్ లిమిటెడ్



1½ టన్ను పేలోడు

ఫార్జో D-300

ఫార్జో D-300 నాజూకైన పెద్ద బండి మీరు నిరీక్షిస్తూన్నది! తక్కువ వెల, నిర్వహణలో పొదుపు, అధికమైన పేలోడు సామర్థ్యంతో విశిష్టత, బహుముఖోపయోగం, సౌలభ్యత అన్నీ మేళవించి వున్నాయి. పికప్‌వాన్‌గా, ఫ్లేషన్ వాగన్‌గా, బస్సుడా వానుగా లేక అంబులెన్స్‌గా వుపయోగించవచ్చు. పట్టణంలోను పరిసరాలలోను మనుష్యులను సరకులను తీసుకు వెళ్ళడానికి అదర్శమైన బండి.

ఫార్జో D-300 ఒక్కటే మీకు లభింపజేస్తుంది
• శక్తివంతమైన 28.35 H.P. పెట్రోలు ఇంజను • కావలసిన శ్రేణి 3,112 మి మి (123 అం) WB లేక 3,366 మి మి(133 అం)WB
• సులభంగా త్వరగా రిపేరీలకు అనువుగా పూర్తిగా తెరువబడే హుడ్
• ప్రీమియర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్‌వారి తయారీ

పోయిదాల పద్ధతిని కొనుగోలు సుందరమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిద్వారా సులభంగా పోయిదాల పద్ధతిలో కొనడానికి ధన సహాయం ఏర్పాటు చేయబడగలదు.





TVS

తగిన వివరములకు వీరికి వ్రాయండి :

టి. వి. సుందరమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మదురై - తిరుచి - తిరునల్వేలి - పుదుక్కోట్టై - శేలమ్ - కోయంబత్తూరు - త్రివేంద్రమ్ సబ్‌డీలర్లు: పి. యస్. కృష్ణఅయ్యర్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, త్రిచూరు - పి. పి. ఆటోమొబైల్స్ లిమిటెడ్, కాలికట్ - ది క్విలన్ ఆటోమొబైల్స్ క్విలన్-మనోరంజన్ గంగూలీ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, పాండిచేరి.

సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు - బెంగళూరు - పికింద్రాబాదు (ఆ. ప్ర.) సబ్ డీలర్లు: గారపాటి గ్యారేజి 1959, విజయవాడ - శ్రీ పట్టాభిరామ్ కమర్షియల్ సిండికేట్, కాకినాడ & విశాఖపట్టణము - డి. యస్. ఆటో మొబైల్స్, నెల్లూరు - ది మోటార్ సేల్స్ కో, అనంతపూరు & కర్నూలు - టి. యస్. రఘునాథరెడ్డి, కడప - శ్రీ వెంకటేశ్వరా ఆటోమొబైల్స్, పోస్టుపేట - పి. వి. పాయి & కో, మంగళూరు & మెర్కారా.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada
Editor : Narla Venkateswara Rao